Follow: @ANNTELUGU
ANN తెలుగు
04-02-2025
# మహా పత్రిక
మంగళవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 64 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

## పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ షాక్

### సుప్రీంలో మరో పిటిషన్

**ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చిన సుప్రీంకోర్టు**

మహా : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీ ఫాంపై గెలిచి ఆ థర్వాత కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ మరో షాక్ ఇచ్చింది. పార్టీ పిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వయాలని, జరుగుతున్న జాప్యాన్ని ఏ మాత్రం ఉపేక్షించొద్దంచూ సుప్రీం కోర్టులో గులాబీ పార్టీ మరో పిటిషన్ దాఖలు చేసింది. పిటిషన్ ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు పార్టీ పిరాయించిన ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, డాక్టర్ సంజయ్ కుమార్, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డిలకు నోటీసులు జారీ చేసింది. పార్టీ ఫిరాయించిన ఏడుగురు ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలని వేసిన మొదటి పిటిషన్‌తో పాటు రెండో పిటిషన్‌ను విచారిస్తానన్న సుప్రీంకోర్టు. ఫిబ్రవరి 10న మొదటి పిటిషన్ విచారణ జరిగే రోజే రెండో పిటిషన్‌పై విచారణ చేస్తామంటూ వాయిదా వేసిన సుప్రీంకోర్టు. ఈలోగా నోటీసులకు జవాబివ్వాలని ఆదేశించిన కోర్టు.



### ఉప పోరుకు సిద్ధమవ్వండి

ఫిరాయింపుల కేసుపై సుప్రీంలో విచారణ నేపథ్యంలో కేటీఆర్ ఇంట్రెస్టింగ్ ట్వీట్

వివరాలు 2లో

**టాప్ న్యూస్**

### బీసీ మంత్రిగా గర్విస్తున్నా..

- కులగణన సర్వే మామూలు ప్రక్రియ కాదు
- కులగణన సర్వేపై అడిగే హక్కు కవితకు ఉంది
- కేటీఆర్, హరీష్ కు మాట్లాడే హక్కు లేదు
- మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్



02

### మాజీ సీఎం కేసీఆర్‌కు లీగల్ నోటీసులు


- గులాబీ బాస్‌కు బిగ్ షాక్
- లీగల్ నోటీసులు పంపిన ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్



02

### తెలంగాణ నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు

- దేశమంతా అందుబాటులోకి రానున్న నమో భారత్ రైళ్లు
- రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్



02

# శభాష్.. తెలంగాణ

## లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్

దేశమంతా తెలంగాణలా చేయండి.. బలహీనవర్గాల లెక్క తేల్చండి

రేవంత్ కృషికి ప్రశంసలు.. లోక్ సభ ముందు తెలంగాణ విజయపతాక




**ఢిల్లీ, మహా:** లోక్ సభ వేదికగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రభుత్వ విజయాలను ప్రస్తావించారు. తెలంగాణలో జనగణనపై సర్వే నిర్వహించినట్లు తెలిపిన రాహుల్‌గాంధీ, రాష్ట్రంలో దాదాపు 90 శాతం దళితులు, గిరిజనులు, వెనుకబడినవారు, మైనారిటీలు ఉన్నారని లోక్ సభ వేదికగా వెల్లడించారు. వారి హక్కుల కోసం దేశవ్యాప్తంగా జనగనణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ విజయాలను ప్రస్తావించడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ కృషికి ఫలితం దక్కినట్లయింది. రాహుల్ ప్రస్తావనతో దేశం చూపు తెలంగాణ వైపు పడగా, రేవంత్ సర్కార్ పట్టుదల, చిత్తశుద్ధి మరోసారి దేశం ముందు కనబడింది. గతంలో రుణమాఫీతో సాహసానికి మారుపేరుగా నిలిచిన రేవంత్ ఇపుడు కులగణనతో నేషనల్ ట్రెండింగ్ గా మారిపోయారు. హేమాహేమీల్లాంటి రాష్ట్రాలు చేయలేని పనులు, భయపడే పనులు ముఖ్యమంత్రి రేవంత్ అలవోకగా చేస్తూ రాహుల్ ఇచ్చిన మాటను నెరవేరుస్తున్నారు. తెలంగాణను దేశం అనుసరించాలని లోక్ సభ వేదికగా రాహుల్ కేంద్రానికి సూచించారు. ఎంతశాతం ఉంటే అంతశాతం ఫలాలు దక్కాలన్నారు.

### మోడీ ఫెయిల్

మేకిన్ ఇండియా మంచి ఆలోచనే కానీ, కార్యాచరణలో మోదీ విఫలమయ్యారనేది స్పష్టంగా అర్థమవుతోందని రాహుల్ విమర్శించారు.

మిగతా 2లో




# బీజేపీలో బిగ్ ? ఫైట్

### కమల సారధి ఎంపిక కత్తిమీద సామే

- 19 మంది జిల్లా అధ్యక్షులను ప్రకటించిన బీజేపీ
- ఈటల ముందు.. చివరి ప్రయత్నాలలో అరవింద
- సంజయ్ కి కూడా ఛాన్స్ ఉందంటూ పార్టీలో జోరుగా ప్రచారం
- మధ్యేమార్గంగా తెరపైకి మురళీధర్ రావు, డీకే అరుణ పేర్లు
- గట్టిగా పోటీపడుతున్న రఘునందన్ రావు
- ఈ వారం తేలుతుందా.. మరింత సమయం పడుతుందా?
- కేంద్రమంత్రి శోభా కరందాక్లేకు అధిష్ఠానం బాధ్యత అప్పగింత

02

కమలసారధి ఎంపిక బిజెపికి కత్తిమీద సాములా మారింది. ఈటల రాజేందర్ కు అంతా లైన్ క్లియర్ అని భావిస్తున్న తరుణంలో ఆ పదవిపై కన్నేసిన ఇతర నేతలూ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరికి వారు తగ్గేదేలే అంటున్నారు. బిజెపిలో బిగ్ ఫైట్.. ఏ పరిణామాలకు దారితీస్తుందోనన్న చర్చ ఉంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షపదవి ఇంతవరకు ఎన్నడూ హైదరాబాద్, కరీంగనర్ లను దాటి రాకపోగా, ఇపుడూ అదే మ్యాజిక్ రిపీట్ అవుతుందనే చర్చ ఉంది. దీనిని బ్రేక్ చేయాలని మరికొందరు నేతలు ప్రయత్నిస్తున్నారు. మంగళవారం 19 జిల్లాలకు నూతన అధ్యక్షులను ఎంపిక చేసినట్లు పార్టీ ప్రకటించడంతో ఇక మిగిలింది రాష్ట్ర అధ్యక్ష ఎన్నికే. బీజేపీ సంస్థాగతంగా తెలంగాణను 38 జిల్లాలుగా ఏర్పరచుకుంది. రాష్ట్ర అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు జిల్లాలలో కనీసం సగం జిల్లాలకైనా అధ్యక్షులు ఎన్నికవాల్సి ఉంది. - మహా, తెలంగాణబ్యూరో



### ఢిల్లీ ప్రచారానికి తెర

- రేపే పోలింగ్
- 70 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్
- ఆప్ వర్సెస్ బిజెపి మధ్య టఫ్ ఫైట్

02

## గ్రూప్ 1కు రైట్ రైట్.. ఇక ఫలితాల ప్రకటనే

### సుప్రీం గ్రీన్ సిగ్నల్..

- తెలంగాణలో సరికొత్త చరిత్ర
- తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 11 సంవత్సరాల తర్వాత మొట్టమొదటి గ్రూప్-1 నియామకాలు ఇవే

03




### టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పిలుపుతో..

## కదిలిన కాంగ్రెస్ శ్రేణులు

### రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో ధర్నాలు


రాష్ట్రానికి అన్యాయం చేశారంటూ కేంద్రంపై ధ్వజం




**హైదరాబాద్, మహా:** టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీశ్రేణులు కదం తొక్కాయి. కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ప్రశ్నించాయి. తెలంగాణకు గుండుసున్నా ఎందుకుపెట్టారంటూ నిలదీశాయి. పిసిసి ఆదేశాల మేరకు నిజామాబాద్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించగా, మెదక్ జిల్లా కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి కంది శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిరసన నిర్వహించగా, కేంద్ర బడ్జెట్‌పై కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ నిరసన కార్యక్రమాలు జరిగాయి.

### కార్టూ'నిజం'



### పోలీసు సంస్కరణల ద్వారా మెరుగైన పోలీసింగ్

**డీజీపీ జితేందర్**

- ప్రజాభిప్రాయాలకే ప్రాధాన్యం కోసం ప్రయత్నం
- అవసరమైతే సిబ్బందికి శిక్షణ

**మహా :** పోలీస్ శాఖలో అవసరమైన సంస్కరణలపై చర్చించడం ద్వారా ప్రజల సంక్షేమం కోసం మెరుగైన పోలీసింగును చేపట్టాల్సి ఉందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జితేందర్ అభిప్రాయపడ్డారు. ఇండియన్ పోలీస్ ఫౌండేషన్ (ఐపీఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం "పోలీస్ సంస్కరణల ద్వారా మెరుగైన పోలీసింగ్" అనే అంశంపై సమావేశం జరిగింది.

మిగతా 2లో

### అంగన్ వాడీ కేంద్రాలకు నిధులు పెంచండి

**ప్రతిపాదిత బ్రేక్ ఫాస్ట్ స్కీం కు సహకారం అందించండి**

- కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవితో చర్చించిన మంత్రి సీతక్క
- సీతక్క ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన మంత్రి
- తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నాన్ని ప్రశంసించిన మంత్రి
- సీతక్కను శాలువాతో సత్కరించిన అన్నపూర్ణాదేవి



03

### అనతి కాలంలోనే ప్రజాదరణ పొందిన ఎఎన్ఎన్

**ములుగు ఎస్పీ శబరీష్**



**ములుగు, మహా :** అనతి కాలంలోనే ఏ ఎన్ ఎన్ న్యూస్ ఛానెల్ అత్యంత ప్రజాదరణ పొందిందని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అన్నారు. సోమవారం ములుగు జిలా ఎస్పీ కార్యాలయంలో ఏ ఎన్ ఎన్ ఛానెల్ డైరీని ఆయన ఆవిష్కరించారు. ఏ ఎన్ ఎన్ ఛానెల్ తో పాటు పత్రికా రంగంలోకి అడుగుపెట్టిన ఏ ఎన్ ఎన్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. మహా పత్రిక కూడా ప్రజలకు,ప్రభుత్వానికి వారధిగా పనిచేసి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వరంగల్ ఎఎన్ఎన్ బ్యూరో చంద్రశేఖర్, మేనేజర్ పొనగంటి క్రిష్ణ పాల్గొన్నారు.

ఢిల్లీ సంగ్రామం

# ఢిల్లీ ఎన్నికల్లో హోరాహోరీ

## ఉచితాలు ఫుల్.. నేతల గుండె గుబుల్.. కీలక అంశాలు ఇవే

**మహా:** ఢిల్లీ ఎన్నికల్లో గట్టి పోటీ నెలకొంది. ఆప్ మరో విజయం కోసం, బిజెపి పాతికేళ్ళతర్వాత విజయం కోసం ప్రయత్నాలు చేస్తోంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించారు. కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్రల్లో ఉచితాలకు ఓట్లు రాలడం వల్ల ఢిల్లీలోనూ పోటా పోటీగా ఈ పార్టీలు ఉచితాలను ప్రకటించాయి. కాంగ్రెస్ కూడా తామేమీ తక్కువ కాదన్నట్లు ఉచిత హామీలు ఇచ్చింది. కులగణన చేపడతామని ప్రకటించింది. పోలింగ్ తేదీ సమీపించిన వేళ ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో ఆదాయ పన్ను మినహాయింపును 12 లక్షల రూపాయలకు పెంచడం ద్వారా బీజేపీ మధ్యతరగతి ఓటర్లను ఆకట్టుకునే యత్నం చేసింది. ఎన్నికలకు ముందుగానే పార్టీలు సంక్షేమ పథకాల అర్హులను గుర్తించే దరఖాస్తుల ప్రక్రియను చేపట్టాయి.





అవినీతి వ్యతిరేక పునాదులపై పుట్టిన ఆప్ అవినీతి ఆరోపణల ఊబిలో కూరుకుపోయింది. దీంతో ఆ పార్టీ ప్రతిష్ఠ మసకబారింది ఢిల్లీలో పదేళ్లుగా విద్య, వైద్యంలో చేపట్టిన చర్యలతోపాటు ఉచిత విద్యుత్, తాగునీరు గత రెండు ఎన్నికల్లో అద్భుత ఫలితాలనిచ్చాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమూ ఆ పార్టీకి కలిసివచ్చింది. ఈసారీ కూడావాటినే నమ్ముకుంది ఢిల్లీలో చాలా మంది ఓటర్లు కలుషిత నీరు, దారుణమైన రోడ్ల పట్ల అసంతృప్తిగా ఉన్నారు. ముఖ్యంగా యమునా నదిలో కాలుష్యం ఈసారి ఎన్నికల ప్రచారంలో హాట్ టాఫిక్‌గా మారింది. దీనిపైనే అధికార పక్షాన్ని విపక్షాలు నిలదీశాయి. తీవ్ర ఆరోపణలు చేశాయి. 2013 వరకు 15ఏళ్లపాటు ఢిల్లీలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ గత రెండు ఎన్నికల్లో ఒక్కస్థానం కూడా గెలవలేకపోయింది. ఆప్, బీజేపీ మధ్య పోరులో కాంగ్రెస్ ఊసులో లేకుండా పోయింది. ఈసారి మాత్రం ఉనికిని చాటుకోవాలని కాంగ్రెస్ తీవ్రంగా యత్నించింది. 1998 నుంచి ఢిల్లీలో అధికారంలో లేకపోవడం వల్ల ఈసారి ఎలాగైనా పట్టు సాధించడానికి బీజేపీ సర్వశక్తులూ ఒడ్డింది. తనకు బలమున్న నియోజకవర్గాలపైనే కాకుండా ఆప్ బలంగా ఉన్న వాటిపైనా దృష్టి సారించింది. సంఘ్ పరివార్‌తోపాటు అనుబంధ సంఘాలతో ఈ ప్రాంతాల్లో ప్రచారం చేసింది. ఏఐ సాంకేతికతతో సృష్టించిన స్పూఫ్‌లు, పదునైన రాజకీయ విమర్శలతో ఈసారి ఢిల్లీ ఎన్నికల ప్రచారం వాడీ వేడిగా సాగింది. అన్ని పార్టీలకు చెందిన ముఖ్యనేతలు హస్తినలో విస్తృత ప్రచారం నిర్వహించారు. బీజేపీని భారతీయ అబద్ధాల పార్టీ, దూషించే పార్టీ అని ఆమ్ ఆద్మీ పార్టీ ఫుల్ గా ప్రచారం చేసింది. ఆప్‌ను ఓ విపత్తుగా, ఆపదగా, కేజ్రీవాల్‌ను ప్రకటనల మంత్రిగా ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. ఇక కాంగ్రెస్ పార్టీ కేజ్రీవాల్‌ను నకిలీ అంటూ, మోదీ చోటా రీఛార్జ్ అంటూ విమర్శించింది. ఏఐతో సృష్టించిన మీమ్స్, డిజిటల్ ప్రచారాలు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ధూమ్ ధామ్ చేశాయి.

## ఢిల్లీ ప్రచారానికి తెర

- రేపే పోలింగ్
- 70 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్
- ఆప్ వర్సెస్ బీజేపీ మధ్య టఫ్ ఫైట్



**ఢిల్లీ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం ముగిసింది. ఇక్కడి 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో దేశ రాజధానిలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. 220 కంపెనీల పారామిలటరీ బలగాలను మోహరించారు. 19 వేల హోంగార్డులు, 35 వేల 626 మంది పోలీసులు ఎన్నికల విధుల్లో ఉన్నారు. ఢిల్లీలో కోటి 56 లక్షల మంది ఓటర్ల కోసం 13,766 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 2015 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ 70 స్థానాలకు గాను 67 చోట్ల జయభేరి మోగించింది. బీజేపీ కేవలం మూడు చోట్ల మాత్రమే నెగ్గింది. 2020 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 62 చోట్ల ఆమ్‌ఆద్మీ పార్టీ నెగ్గింది. బీజేపీకి 8 స్థానాలు దక్కాయి. ఈ రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరవలేకపోయింది. ఈసారి ఎవరు ఢిల్లీ పీఠాన్నికైవసం చేసుకుంటారో ఫిబ్రవరి 8న జరిగే ఓట్ల లెక్కింపు తర్వాత తేలనుంది.




**తెలంగాణబ్యూరో , మహా:** కమలసారధి ఎంపిక బిజెపికి కత్తిమీద సాములా మారింది. ఈటల రాజేందర్ కు అంతా లైన్ క్లియర్ అని భావిస్తున్న తరుణంలో ఆ పదవిపై కన్నేసిన ఇతర నేతలూ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరికి వారు తగ్గేదేలే అంటున్నారు. బిజెపిలో బిగ్ ఫైట్.. ఏ పరిణామాలకు దారితీస్తుందోనన్న చర్చ ఉంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షపదవి ఇంతవరకు ఎన్నడూ హైదరాబాద్, కరీంగనర్‌లను దాటి రాకపోగా, ఇపుడూ అదే మ్యాజిక్ రిపీట్ అవుతుందనే చర్చ ఉంది. దీనిని బ్రేక్ చేయాలని మరికొందరు నేతలు ప్రయత్నిస్తున్నారు. మంగళవారం 19 జిల్లాలకు నూతన అధ్యక్షులను ఎంపిక చేసినట్లు పార్టీ ప్రకటించడంతో ఇక మిగిలింది రాష్ట్ర అధ్యక్ష ఎన్నికే. బీజేపీ సంస్థాగతంగా తెలంగాణను 38 జిల్లాలుగా ఏర్పరచుకుంది. రాష్ట్ర అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు జిల్లాలలో కనీసం సగం జిల్లాలకైనా అధ్యక్షులు ఎన్నికవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఎట్టకేలకు 19 జిల్లాలకు అధ్యక్షులను నియమిస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది. గడచిన మూడు మాసాలుగా సంస్థాగత నిర్మాణం, ఎన్నికలపై పార్టీ మొత్తం దృష్టి పెట్టింది. మొదట కనీసం 25 జిల్లాలకు అధ్యక్షులను ఎంపిక చేయాలనుకున్నప్పటికీ పార్టీలో నెలకొన్న తీవ్ర పోటీ నేపథ్యంలో కొన్ని జిల్లాల అధ్యక్షుల ఎంపికను చివరి క్షణంలో వాయిదా వేశారు.

**రంగంలోకి కేంద్రమంత్రి**

పార్టీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక ప్రక్రియను కేంద్ర మంత్రి శోభా కరందాజ్లేకు అధిష్టానం అప్పగించింది. జిల్లా అధ్యక్షుల ఎన్నిక మాదిరిగా రాష్ట్ర అధ్యక్ష ఎన్నికను కూడా ఏకగ్రీవంగా చేయడానికి కావాల్సిన ప్రక్రియను ఎన్నికల ఇంచార్జీ పరిశీలిస్తున్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం బీజేపీలో తీవ్ర పోటీ నెలకొంది. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తో పాటు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణలు పార్టీ అధినేతలతో తమకున్న పరిచయాల ద్వారా ప్రయత్నాలను వేగవంతం చేశారు. అయితే ఈటల రాజేందర్ వైపే అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరితో పాటు తాజాగా పి. మురళీధర్ రావు కూడా ప్రయత్నాలను వేగం చేశారు. దీంతో పార్టీ అధ్యక్ష పదవికి ట్రయాంగిల్ పోటీ ఏర్పడింది. ఈటల వైపే అధిష్టానం ఆసక్తిగా ఉన్నప్పటికీ రాష్ట్రంలో తాజాగా జరిగిన రాజకీయ పరిణామాలను అధిష్టానం పరిగణనలోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈటల అభ్యర్థిత్వంపై పార్టీలోని కొంత మంది తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వార్తలుకూడా వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో మరోసారి ప్రస్తుతం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ కి పార్టీ పగ్గాలు అప్పగిస్తే ఎలా ఉంటుందన్న చర్చ కూడా ఢిల్లీ నేతల మధ్య వచ్చినట్లు సమాచారం. గతంలో పార్టీ అధ్యక్షుడిగా పని చేసిన సంజయ్ తనదైన శైలిలో వ్యవహరించి పార్టీని ఉర్రూతలూగించారు. అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కు బీజేపీయే ధీటైన పోటీ ఇస్తుందన్న ప్రచారం కూడా రాష్ట్ర వ్యాప్తంగా వినిపించింది. అయితే ఆకస్మికంగా అధిష్టానం సంజయ్ ను తప్పించడంతో కాంగ్రెస్ పుంజుకుందని, బీజేపీ నేతల స్వయం కృతాపరాధం వల్లే కాంగ్రెస్ గద్దె నెక్కిందన్న అభిప్రాయం ఇప్పటికీ వ్యక్తమవుతోంది.

### బీసీదే కోటా

**ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, బండి సంజయ్ లలో ఎవరికి అధ్యక్ష పదవిని కట్టబెట్టినా బీసీ కోటాలోకే వెళ్తుంది, అలాకాకుండా డీకే అరుణ, మురళీధర్ రావు, రఘునందన్ రావులకు ఇస్తే పార్టీ ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్న చర్చ కూడా తెరపైకి వస్తుంది. ఈ నేపథ్యంలో నేతల మధ్యఏకాభిప్రాయం కోసం అధిష్టానం ప్రయత్నాలను ప్రారంభించింది. రాష్ట్ర ఎన్నికల ఇంచార్జీగా కేంద్ర మంత్రి శోభా కరంద్లాజేను పార్టీ నియమించింది. అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న నేతల నుంచి అభిప్రాయాలను సేకరించడంతో పాటు ఏకాభిప్రాయం కోసం త్వరలోనే రాష్ట్రానికి రానున్న కేంద్ర మంత్రి పార్టీ నేతలతో భేటీ కానున్నారు. ఆ తర్వాత అధ్యక్ష ఎన్నికపై ప్రకటన చేసే అవకాశాలున్నాయి.**

తెలంగాణ నుంచి మరిన్ని

## వందే భారత్ రైళ్ళు

- దేశమంతా అందుబాటులోకి రానున్న నమో భారత్ రైళ్ళు
- రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్

**మహా :** తెలంగాణ నుంచి మరిన్ని వందే భారత్ రైళ్లు నడుపుతాని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2026 లోపు దేశమంతా కవచ్ టెక్నాలజీని అందుబాటులోకి తెస్తామన్న మంత్రి సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. సోమవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ నుండి మరిన్ని వందే భారత్ రైళ్లను నడుపుతామని తెలిపారు. కాజీపేట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, కొన్ని పనులకు అనుమతులు రావాల్సి ఉన్నందున ఆలస్యమవుతోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. తెలంగాణలో 1,026 కిలోమీటర్ల మేరకు కవచ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2026 నాటికి దేశమంతటా కవచ్ టెక్నాలజీ అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ నుంచి ఐదు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయని ఆయన తెలియజేశారు. పేదల కోసం తాము నమో భారత్ రైళ్లను నడుపుతున్నామని, త్వరలో దేశమంతటా దాదాపు వంద నమో భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన వెల్లడించారు.

# ఉప పోరుకు సిద్ధమవ్వండి

### ఫిరాయింపుల కేసుపై సుప్రీంలో విచారణ నేపథ్యంలో కేటీఆర్ ఇంట్రెస్టింగ్ ట్వీట్

**మహా :** రాష్ట్రంలో రాజకీయాలు రోజురోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తమ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మరో పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలంతా ఉప ఎన్నికల పోరుకు సిద్ధం కావాలంటూ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం కేటీఆర్ ట్వీట్ చేయటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. "సుప్రీంకోర్టు గత తీర్పులు చూస్తుంటే పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మీద వేటు పడటం ఖాయంగా కనిపిస్తోంది. ఫిరాయింపుదారులను కాంగ్రెస్ పార్టీ కాపాడడం సాధ్యమయ్యే పని కాదు." అంటూ కేటీఆర్ ట్వీట్‌లో పేర్కొన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అయిన ఎమ్మెల్యేల వ్యవహారంలో కేటీఆర్ సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్ మీద సోమవారం సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. గతంలోనూ ఇదే వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌తో కలిపి విచారణ జరుపుతామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కాలయాపన చేస్తున్నారంటూ కేటీఆర్ సుప్రీంకోర్టులో గత నెల 29వ తేదీన రిట్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోర్టును కోరారు. మరోవైపు ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ మీద ఇప్పటికే విచారణ నడుస్తోంది. ఈ క్రమంలో కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌తో పాటు తాజాగా కేటీఆర్ వేసిన పిటిషన్‌ను కలిపి 10 వ తేదీన విచారించనున్నట్లు సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో ఫిరాయింపుదారుల మీద వేటు ఖాయమని.. ఉప ఎన్నికలకు సిద్ధం కావాలని గులాబీ కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునివ్వటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అయితే.. పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద తదితరులు వేసిన పిటిషన్‌పై 2 రోజుల క్రితం సుప్రీం కోర్టులో విచారణ జరుగగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ స్పీకర్‌పై సుప్రీం కోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడాన్ని తప్పుపట్టింది. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో గట్టిగా ప్రశ్నించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేదాకనా అంటూ గట్టిగానే ప్రశ్నించింది. స్పీకర్‌కు ఎంత సమయం కావాలో కనుక్కొని చెప్పాలంటూ న్యాయవాది ముకుల్ రోహత్గీని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.



# శభాష్.. తెలంగాణ

### లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్

- దేశమంతా తెలంగాణలా చేయండి
- బలహీనవర్గాల లెక్క తేల్చండి
- రేవంత్ కృషికి ప్రశంసలు
- లోక్ సభ ముందు తెలంగాణ విజయపతాక

(మొదటిపేజీ తరువాయి)

మన దేశం ఉత్పత్తులను నిర్వహించడంలో విఫలమై, ఆ రంగాన్ని చైనాకు అప్పగించిందని వివరించారు. ఇప్పుడు పూర్తిగా ఉత్పత్తిపై దృష్టి పెట్టాల్సిన సమయం వచ్చిందన్నారు. ఎంతో కీలకమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా ఆధారంగా పనిచేస్తుందనీ, అయితే ఉత్పత్తి వ్యవస్థ నుంచి వచ్చే ప్రతి ఒక్క డేటా చైనాదేనని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగ సమస్యకు యూపీఏ, ఎన్డీయే ప్రభుత్వాలు సరైన పరిష్కారం చూపించలేకపోయాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఉత్పత్తి ఆధారిత దేశంగా మనం విఫలమై.. దానిని చైనాకు అప్పగించామన్నారు. ఇకనైనా మనం ఉత్పత్తి పైనే పూర్తిగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అమెరికా పర్యటనలను రాహుల్ గాంధీ ప్రస్తావించారు. ట్రంప్ ప్రమాణస్వీకారానికి ప్రధాని మోదీని ఆహ్వానించేలా విదేశాంగ మంత్రి గతేడాది అమెరికా పర్యటన చేపట్టారని ఆరోపించారు. ఒకవేళ తయారీ, ఏఐ వంటి సాంకేతిక రంగాల్లో అగ్రగామిగా ఉంటే.. అమెరికా అధ్యక్షుడు ఇక్కడికే వచ్చి మన ప్రధానిని ఆహ్వానించే వారని అన్నారు.

## పోలీసు సంస్కరణల ద్వారా మెరుగైన పోలీసింగ్

(మొదటిపేజీ తరువాయి)

రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఈష్ కుమార్ ఉపాధ్యక్షులుగా ఉన్న ఐపీఎఫ్ పోలీస్ సంస్కరణలపై పరిశోధన చేస్తున్న సంస్థ. ఈ సంస్థలో రిటైర్డ్, ప్రస్తుతం పనిచేస్తున్న ఐపీఎస్ అధికారులు సభ్యులుగా ఉన్నారు. పోలీస్ శాఖలో అంతర్గత సంస్కరణలు, సాంకేతిక పోలీసింగ్, జైళ్ళ శాఖలో సంస్కరణలు, ఫోరెన్సిక్ సైన్సెస్ లో పరిశోధన, మహిళలపై నేరాలు, పోలీసుల ఆరోగ్యం వంటి ఆరు అంశాలపై ఐపీఎఫ్ పరిశోధనలు చేస్తుంది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ, పోలీసు శాఖ పని తీరుపై ఎప్పటికప్పుడు సమీక్షించుకోవడం ద్వారా పోలీసింగ్ మెరుగుపరుచుకోవాలని అభిప్రాయపడ్డారు. పోలీసు ఉన్నతాధికారులు పోలీస్ స్టేషన్లను, పోలీస్ కార్యాలయాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేసినట్లయితే కొంత మార్పు వస్తుందన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ ను దేశంలోన అగ్రభాగాన నిలిపేందుకు నూతన విధానాలను అవలంభిస్తూ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని డీజీపీ తెలిపారు. బాధితుల పట్ల సానుకూలంగా స్పందించడం, నైపుణ్యతతో కూడిన దర్యాప్తు, కమ్యూనిటీ పోలీసింగ్, పోలీసుల ప్రవర్తన వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నామన్నారు. బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు వృత్తిపరంగా, నైతికంగా పోలీస్ సిబ్బంది ఉన్నతంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ప్రజల ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్ చేయాలని, మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారా పోలీస్ శాఖకు సిబ్బంది మంచి పేరు తేవాల్సి ఉందన్నారు. ఐపీఎఫ్ ఉపాధ్యక్షులు ఈష్ కుమార్ మాట్లాడుతూ, అంతర్గత పోలీస్ సంస్కరణల ప్రాజెక్టు పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నోడల్ అధికారిగా పోలీస్ ట్రైనింగ్ డీజీపీ అభిలాష బిస్త్ వ్యవహరిస్తుండగా రిటైర్డ్ ఎస్పీ ఎం మల్లారెడ్డి పర్యవేక్షణ అధికారిగా ఉన్నారని తెలియజేశారు. రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజల అభిప్రాయాలు సేకరించి తగిన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. డీజీపీలు అభిలాష బిష్, శిఖా గోయల్, అదనపు డీజీపీలు సంజయ్ కుమార్ జైన్, స్వాతి లక్రా, ఐజీపీలు ఎం. రమేష్, ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, వి .సత్యనారాయణ, రమేష్‌నాయుడు, డీఐజీ గజారావు భూపాల్, రిటైర్డ్ ఎస్పీ ఎం .మల్లారెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్‌కు లీగల్ నోటీసులు

### గులాబీ బాస్‌కు బిగ్ షాక్

### లీగల్ నోటీసులు పంపిన ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్

**మహా :** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు మరో షాక్ తగిలింది. గులాబీ బాస్‌కు లీగల్ నోటీసులు వచ్చాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఎప్పుడు అసెంబ్లీ సమావేశాలకు హాజరైంది లేదు. దీంతో కేసీఆర్‌కు ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ సోమవారం లీగల్ నోటీసులు పంపింది. ఈ మేరకు కేసీఆర్‌కు ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ తరపు న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి మెయిల్‌తో పాటు స్పీడ్ పోస్ట్ ద్వారా కూడా లీగల్ నోటీసులు పంపించారు. అసెంబ్లీకి హాజరుకాని కేసీఆర్‌పై అనర్హత వేటు వేయాలని అసోసియేషన్ జనరల్ సెక్రటరీ విజయ్‌పాల్ కోరారు. అసెంబ్లీలో అపోజిషన్ లీడర్‌గా తన కర్తవ్యాన్ని నిర్వర్తించని మాజీ సీఎం కేసీఆర్‌కు సభలో సభ్యునిగా కొనసాగే అర్హత లేదని నోటీసులో వెల్లడించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కేసీఆర్ పోరాటం చేయాలని, లేదంటే అసెంబ్లీకి రాని కేసీఆర్‌ను వెంటనే అపోజిషన్ లీడర్‌గా తొలగించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు స్పీకర్ సమన్లు జారీ చేసి వివరణ కోరాలని విజయ్ పాల్ కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ పదవిలో ఉన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఒకటి రెండు సార్లు మాత్రమే కేసీఆర్ అలా కనిపించి ఇలా వెళ్లిపోయారు. ప్రభుత్వం ఏర్పడిన మొదట్లో కాలు జారి పడిపోవటంతో చాలా కాలం



కేసీఆర్ విశ్రాంతి తీసుకున్నారు. దీంతో ఆ సమయంలో జరిగిన అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ రాలేకపోయారు. ఆ గాయం తగ్గిన తర్వాత అయినా వస్తారేమో అని అటు అధికార పక్ష నేతలతో పాటు సామాన్య ప్రజలు కూడా చాలా ఎదురుచూశారు. కానీ కేసీఆర్ మాత్రం ఎప్పుడు సమావేశాలు జరిగినా రాకపోవటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాశంగా మారింది. అయితే తెలంగాణ పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంలో కాసేపు కూర్చొని బడ్జెట్ చదవటం పూర్తికాగానే వెళ్లిపోయారు. ఇక అప్పటి నుంచి ఇప్పటి వరకు కేసీఆర్ అసెంబ్లీ వైపు చూడటమే మానేశారు. పూర్తిగా ఫాంహౌజ్‌కే పరిమితమయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి సహా అధికార పార్టీ నేతలు ఎన్ని విమర్శలు చేసినా, బహిరంగంగానే ఛాలెంజ్‌లు విసిరినా గులాబీ బాస్ మాత్రం మౌనంగానే ఉంటున్నారు తప్పా అలాంటి వాటికి ఏమాత్రం స్పందించకపోవటం గమనార్హం. కాగా ఇప్పుడు ఏకంగా లీగల్ నోటీసులు పంపించగా గులాబీ బాస్ ఎలా స్పందించనున్నారన్నది సర్వత్రా ఉత్కంఠను రేకెత్తిస్తోంది.

# బీసీ మంత్రిగా గర్విస్తున్నా

### కులగణన సర్వే మామూలు ప్రక్రియ కాదు.. కులగణన సర్వేపై అడిగే హక్కు కవితకు ఉంది

### కేటీఆర్, హరీష్ కు మాట్లాడే హక్కు లేదు.. మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మహా:** బిసి మంత్రిగా కులగణనసర్వేను ఆమోదించడంపై తాను గర్వపడుతున్నానని, దేశమంతా ఈరోజు తెలంగాణ వైపు చూస్తున్నదని రాష్ట్ర బిసి సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కుల గణన సర్వేలో పాల్గొనని కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు లకు సర్వే గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. కవిత కుల గణన సర్వే లో పాల్గొన్నదని, ఆమెకు అడిగే హక్కు ఉందన్నారు. కుల సంఘాలను సర్వేలో పాల్గొనాలి అని చెప్పినా పాల్గొనలేదన్నారు. కావాలనే కొంతమంది సర్వేలో పాల్గొన లేదన్నారు. సర్వేలో ప్రజలు సర్వేలో పాల్గొనేలా అవగాహన కల్పించాలని కుల సంఘాలకు చెప్పినా పట్టించుకోలేదన్నారు. కొందరు సర్వే చేందుకు వెళ్ళిన వారిపై కుక్కలతో దాడులు చేయించారన్నారు. అయినా తాము ఎంతో కష్టపడి దేశం గర్వపడే సర్వే పూర్తిచేశామన్నారు. కుల గణన సర్వేకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని, కుల గణన సర్వే మాములు ప్రక్రియ కాదన్నారు. సర్వేలో లక్ష మంది ఉద్యోగులు పాల్గొన్నారన్నారు.



# అంగన్ వాడీ కేంద్రాలకు నిధులు పెంచండి

## ప్రతిపాదిత బ్రేక్ ఫాస్ట్ స్కీం కు సహకారం అందించండి

**కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవితో చర్చించిన మంత్రి సీతక్క**

**సీతక్క ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన మంత్రి**

**తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నాన్ని ప్రశంసించిన మంత్రి**

**సీతక్కను శాలువాతో సత్కరించిన అన్నపూర్ణాదేవి**



**మహా :** ఢిల్లీలో కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవితో తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క సోమవారం భేటీ అయ్యారు. అంగన్ వాడీ సెంటర్లకు అదనపు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసారు. అంగన్ వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల కోసం అల్పాహార పథకాన్ని అమలు చేసేందుకు అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలను సమర్పించారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలను అప్గ్రేడ్ చేయాల్సిన అవసరాన్ని వివరించారు. టీజీ ఫుడ్స్ చైర్మన్ ఎం ఏ ఫహీం, మహిళా శిశు సంక్షేమ శాఖ కమీషనర్ కాంతి వెస్లీతో కలిసి, మంత్రి సీతక్క కేంద్ర మంత్రికి వినతి పత్రం సమర్పించి గంట పాటు చర్చించారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలతో పాటు అంగన్ వాడీ చిన్నారులకు అల్పహార పథక అవసరాన్ని వివరించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 35,700 ఎడబ్ల్యూసీలు పనిచేస్తుండగా ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ స్కీమ్ (ఐసీడీఎస్) ద్వారా మహిళలు, పిల్లలకు సంపూర్ణ పోషణను అమలు చేయడంలో తెలంగాణ అగ్రగామిగా ఉందని కేంద్ర మంత్రి దృష్టికి సీతక్క తీసుకు వెళ్లారు. ప్రస్తుతం 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల 8.6 లక్షల మంది పిల్లలకు సప్లిమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం ద్వారా పూర్తి వేడి భోజనంతో పాటు గుడ్డు, స్నాక్స్ చిన్నారులకు రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తుంది. అయితే వివిధ కారణాల వల్ల కరోనా తర్వాత పలువురు చిన్నారులు పోషకాహారలోపంతో భాదపడుతున్నారు. అందుకే అంగన్ వాడీ చిన్నారుల పోషణను మెరుగు పరిచేందుకు అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపాదిత బ్రేక్ఫాస్ట్ స్కీమ్ అమలు చేస్తే చిన్నారులు ప్రతిరోజూ అదనపు పోషకాహారం అందుకుంటారు. దీంతో పాటు చిన్నారులు ప్రీస్కూళ్లకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా ప్రోత్సహిస్తుంది. ఈ స్కీం వల్ల 8.6 లక్షల మంది అంగన్ వాడీ చిన్నారులు ప్రయోజనం పొందుతారు. ఒక్కో చిన్నారికి రోజుకు అల్పాహారం కోసం రూ. 8 ఖర్చు అయ్యే అవకాశాలు న్నాయి. అంటే ఈ పథకం అమలు చేయాలంటే ఏడాదికి రూ. 206 కోట్లు ఖర్చు అవుతాయి.

ఈ నేపథ్యంలో అంగన్ వాడీ కేంద్రాల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీం అమలు కోసం కేంద్ర సహకారాన్ని సీతక్క కోరారు. చిన్నారుల పోషకాహార అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అయితే అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు బ్రేక్ ఫాస్ట్ స్కీం ప్రతిపాదనను కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవి ప్రశంసించారు. చిన్నారులకు అల్పాహారాన్ని అందించే ఆలోచన చేయడం గొప్ప విషయమని అభినందించారు. చిన్నారులకు బ్రేక్ ఫాస్ట్ స్కీంకు కేంద్రం నుంచి సహకారం అందిస్తామని కేంద్ర మంత్రి వెల్లడించారు. బడ్జెట్ సమావేశాల్లో చర్చించి నిధులు మంజూరు కు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలో తెలంగాణలో తాను పర్యటించి మహిళా శిశు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను అధ్యయనం చేస్తామని పేర్కొన్నారు. తమ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవికి మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు.

# చోరీల ద్వారా రూ.333 కోట్లు

## 100 మంది యవతులతో డేటింగ్.. గచ్చిబౌలి కాల్పుల కేసు నిందితుడు ప్రభాకర్ టార్గెట్





**హైదరాబాద్, మహా :** గచ్చిబౌలి ప్రిజం పబ్‌లో రెండ్రోజుల క్రితం పోలీసులపై కాల్పులు జరిపి పట్టుబడ్డ నిందితుడు ప్రభాకర్ టార్గెట్ మామూలుగా లేదు. 100 మంది యవతులతో డేటింగ్ చేయడంతో పాటు చోరీల ద్వారా రూ.333 కోట్లు కూడబెట్టాలని టార్గెట్గా పెట్టుకున్నాడని పోలీసుల విచారణలో వెల్లడైంది. 17 ఏళ్ల వయస్సులో రూ.3 వేలతో దొంగతనాలు మొదలు పెట్టిన ప్రభాకర్ ఆ తర్వాత కొన్ని నెలల్లోనే లక్షలకు లక్షలు చోరీ చేశాడు. చోరీ డబ్బుతో లగ్జరీ లైఫ్ గడుపుతున్న ప్రభాకర్ 100 మంది అమ్మాయిలతో డేటింగ్, రూ. 333 కోట్లు కొల్లగొట్టి తర్వాత చోరీలను మాని వేయాలని నిర్ణయించుకున్నట్లు బయట పడింది. బత్తుల ప్రభాకర్ స్వగ్రామం ఏపీలోని చిత్తూరు జిల్లా ఇరికిపెంట. 8వ తరగతితోనే చదువు మానేసిన ప్రభాకర్ 17 ఏళ్ల వయసులో దొంగతనాలు చేయటం ప్రారంభించాడు. రాహుల్ రెడ్డి, సర్వేశ్వర్ రెడ్డి, రాజు, హర్షవర్ధన్ రెడ్డి వంటి మారు పేర్లతో చోరీలు చేయటం ప్రారంభించాడు. మొదట రూ. 3 వేలు దొగిలించిన ప్రభాకర్ తన లక్కీ నెంబర్గా మూడును ఎంచుకున్నాడు. ఆ తర్వాత ఒకే రోజు రూ. 3 లక్షలు, కొన్ని నెలల వ్యవధిలోనే రూ. 33 లక్షలు చోరీ చేశాడు. చివరగా రూ. 333 కోట్లు కొల్లగొట్టి చోరీలు మానేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నాడు. డబ్బుతో పాటు 100 మంది యువతులతో డేటింగ్ చేయాలని కూడా లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఈ మేరకు ఛాతీపై 3, 100 నెంబర్లను పచ్చబొట్లుగా పొడిపించుకున్నాడు.

### ప్రతీకారం కోసమే తుపాకులు

అయితే డబ్బుతో పాటు ఓ వ్యక్తిపై ప్రతీకారం తీర్చుకునేందుకు బీహార్ నుంచి ప్రభాకర్ తుపాకులు కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. 2022లో విశాఖపట్నం జైలులో శిక్ష అనుభవిస్తున్న సమయంలో ఓ ఖైదీతో ప్రభాకర్‌కు గొడవ జరిగింది. జైలు నుంచి బయటకు వచ్చాక అతడిని చంపాలని టార్గెట్‌గా పెట్టుకున్నాడు. బీహార్ నుంచి దేశవాళీ తుపాకులను కొనుగోలు చేశాడు. ప్రతీకారం తీర్చుకునేందుకు కొన్ని రోజులుగా హైదరాబాద్‌లో మకాం వేశాడు. నార్సింగ్‌లోని ఓ గెటెడ్ కమ్యూనిటీలో ప్రభాకర్ నివాసం ఉంటున్నాడు. ఒకే సమయంలో ఇద్దరు అమ్మాయిలతో సహజీవనం చేస్తున్నాడు. స్నేహితుల పేర్లతో సెకండ్ హ్యాండ్ లగ్జరీ కార్లు కొనుగోలు చేయడమే కాకుండా నెలకో కారు మారుస్తూ విలాసవంతమైన జీవితం గడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆదివారం అతడు అద్దెకు ఉంటున్న ఇంట్లో సోదాలు జరిపిన పోలీసులు రూ.50 వేల విలువైన మద్యం, జిమ్ సెటప్ ఖరీదైన గాడ్జెట్ లు గుర్తించారు. 3 దేశీయంగా తయారు చేసిన తుపాకులు, 451 రౌండ్ల బుల్లెట్లు, ఇనుప కడ్డీలు, ఎలక్ట్రికల్ కట్టర్లు, దోపిడీ సాధనాలు, రూ.2.6 లక్షలు నగదు సీజ్ చేశారు. ప్రభాకర్ దొంగతనం చేయటానికి ముందు చాలా పక్కగా ప్లాన్ చేసుకుంటాడు. యూట్యూబ్ వీడియోల ఆధారంగా పోలీసులకు చిక్కకుండా దోపిడీలు చేసేవాడు. ఆధారాలు దొరక్కుండా ముఖానికి ముసుగు, చేతులకు గ్లౌజులు ధరించేవాడు. దొంగలించిన సొమ్మును స్నేహితుల అకౌంట్లలో జమ చేసి అవసరం కొద్దీ వాడుకునేవాడు. ప్రభాకర్‌పై ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో 80కి పైగా కేసులున్నాయి. తాజాగా కాల్పుల కేసులో పోలీసులు రిమాండ్‌కు తరలించారు. న్యాయస్థానం అతడికి 14 రోజుల పాటు రిమాండ్ విధించింది.

# కుంభమేళా తొక్కిసలాటపై సుప్రీంకోర్టులో పిల్

## తిరస్కరించిన అత్యున్నత న్యాయస్థానం

**అలహాబాద్ కోర్టుకు వెళ్లాలని సూచన**



**మహా :** ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో గత నెల 29వ తేదీ మౌని అమావాస్య రోజు వేకువజామున తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనలో మొత్తం 30 మంది భక్తులు ప్రాణాలు కోల్పోగా మరో 60 మంది తీవ్రంగా గాయపడినట్లు యూపీ సర్కారు వెల్లడించింది. ఈ ఘటనకు కారణం యూపీ ప్రభుత్వ అధికారులే అంటూ ఓ న్యాయవాది సుప్రీం కోర్టులో పిల్ వేశారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం ఆ పిల్‌ను తిరస్కరించింది. ఈ ఘటనపై అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలంటూ పిటిషనర్‌కు సూచించింది.

**మౌని అమావాస్య రోజు కుంభమేళాలో తొక్కిసలాట**

ఫిబ్రవరి 29వ తేదీన మౌని అమావాస్య సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు తరలి వచ్చారు. వేకువజాము నుంచే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు కుప్పలు తెప్పలుగా వెళ్లారు. అయితే చీకటిగా ఉండడం, చెత్త డబ్బాలు అడ్డుగా ఉండడంతో అవి కనిపించక కొంత మంది భక్తులు కింద పడిపోయారు. అది గమనించికుండా వెళ్లి మరికొంత మంది భక్తులు వారిపై పడగా తొక్కిసలాట జరిగింది.

**రాష్ట్రాలకు స్పష్టమైన, విధానపరమైన మార్గదర్శకాలు ఇవ్వాలి**

ఈ ఘటనలో మొత్తం 30 మంది భక్తులు ప్రాణాలు కోల్పోగా మరో 60 మందికి పైగా ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. అయితే ఈ ఘటనకు కారణం ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వమేనని.. సర్కారు అధికారులే దీనిపై బాధ్యత వహించాలంటూ విశాల్ తివారీ అనే న్యాయవాది సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా రాష్ట్రాలకు స్పష్టమైన, విధాన పరమైన మార్గదర్శకాలు ఇవ్వాలంటూ కోరారు. అలాగే భక్తుల భద్రత ప్రమాదంలో పడకుండా ఉండేందుకు వీఐపీ ట్రీట్ మెంట్‌ను రద్దు చేయాలని సూచించారు.

**అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలంటూ సుప్రీం సూచన**

దీనిపై స్పందించిన సుప్రీం కోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈక్రమంలోనే ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఈఘటనపై ఇప్పటికే జ్యుడీషియల్ దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. ఇలాంటి ఓ ప్రజాప్రయోజన వ్యాజ్యమే హైకోర్టులో కూడా దాఖలు అయిందని వివరించారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు కుంభమేళా తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని ఆందోళన కల్గించే అంశమని చెప్పకొచ్చింది. ఈక్రమంలోనే ఈ పిల్‌ను తిరస్కరించి.. పిటిషనర్‌ను అలహాబాద్ హైకోర్టుకు వెళ్లాలని సూచించింది.

**హిందూపురం మునిసిపాలిటీ**

# చైర్మన్ పీఠం దక్కించుకున్న టీడీపీ

## పలు మునిసిపాలిటీల్లో టీడీపీ దూకుడు



హిందూపురం మునిసిపాలిటీలో వైసీపీకి ఓటమి తప్పలేదు. వైసీపీ విప్ జారీ చేసినా ఆ పార్టీ కౌన్సిలర్లు ఎన్నికలకు దూరంగా ఉన్నారు. హిందూపురం మునిసిపల్ చైర్మన్‌గా రమేష్ కుమార్ ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురంలోనే ఉండి ఎన్నికకు సారథ్యం వహించారు. వైసీపీ కౌన్సిలర్లు దూరంగా ఉండటంతో ఆ పార్టీ అభ్యర్థికి మెజార్టీ దక్కలేదు. బాలయ్య ఆశీస్సులతో మునిసల్ చైర్మన్‌గా ఎన్నికైనట్లు చైర్మన్ రమేష్ కుమార్ చెప్పారు. టీడీపీ అభ్యర్థి రమేష్‌కు 23 ఓట్లు దక్కగా వైసీపీ అభ్యర్థి లక్ష్మికి 14ఓట్లు దక్కాయి. పలువురు వైసీపీ కార్పొరేటర్లు ముందుగానే టీడీపీ గూటికి చేరిపోయారు. 50మంది కార్పొరేటర్లు ఉన్న ఏలూరు కార్పొరేషన్‌లో టీడీపీకి 30మంది సభ్యుల బలం ఉంది. తగినంత బలం లేకపోవడంతో వైసీపీ కార్పొరేటర్లు ఎన్నికలకు దూరంగా ఉన్నారు. దీంతో డిప్యూటీ మేయర్ ఎన్నిక ముగిసింది. వందనాల దుర్గా భవానీ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారు. నెల్లూరులో 29ఓట్లతో డిప్యూటీ మేయర్‌గా తహసీన్ ఎన్నికయ్యారు. టీడీపీకి అనుకూలంగా 41, వైసీపీకి అనుకూలంగా 12 ఓట్లు వచ్చాయి. దీంతో 29 ఓట్ల మెజార్టీతో తహసీన్‌ను గెలిచినట్టు ప్రకటించారు. నూజివీడులో 8మంది వైసీపీ కౌన్సిలర్లు ఆ పార్టీని వీడారు. మంత్రి పార్థ సారథి సమక్షంలో టీడీపీలో చేరారు. వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ గూటికి చేరడంతో టీడీపీ బలం అనూహ్యంగా పెరిగింది. దీంతో వైసీపీ కార్పొరేటర్ల సంఖ్య 24 నుంచి 16కు పడిపోయింది. అటు టీడీపీ బలం 18కు పెరిగింది.

# కలెక్టర్ చెంత తండ్రీ కొడుకుల పంచాయతీ

- రంగారెడ్డి కలెక్టరేట్‌లో మోహన్ బాబు, మనోజ్
- తన ఆస్తులు తనకు అప్పగించాలని కలెక్టర్‌ను కోరిన మోహన్ బాబు
- వందల కోట్లు పెట్టి సినిమాలు ఎలా తీస్తున్నారన్న మనోజ్




**మహా :** గత కొంత కాలంగా సినీ నటుడు మంచు మోహన్ బాబు ఆయన కుమరుడు మనోజ ల మధ్య మొదలైన ఆస్తుల గొడవ కలెక్టర్ కార్యాలయానికి చేరింది. తండ్రీ కొడుకులు ఇద్దరు మంగళవారం రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ఆస్తి తగాదాల విషయంలో మోహన్ బాబు కుటుంబసభ్యులు కలెక్టర్ విచారణకు హాజరయ్యారు. తాను సంపాదించిన ఇల్లు, ఆస్తులు మంచు మనోజ్ ఆక్రమించారంటూ మోహన్‌బాబు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రులు, వృద్ధులు, సంరక్షణ, పోషణ చట్టం కింద తనకు రక్షణ కల్పించాలంటూ కొద్ది రోజుల క్రితం తన ప్రతినిధితో లేఖను పంపించారు. బాలాపూర్ మండలం జల్‌పల్లి గ్రామంలో తానుంటున్న ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించారని, ఆస్తులు కావాలంటూ డిమాండ్ చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. తన స్వఆస్తిపై ఎవరికి హక్కు లేదన్న మోహన్ బాబు తన ఆస్తులు తనకు అప్పగించాలని కోరారు.

మోహన్ బాబు ఫిర్యాదుకు స్పందించిన రెవెన్యూ అధికారులు సదరు చట్టం ప్రకారం మంచు మనోజ్‌కు వారం క్రితం నోటీసులు పంపించారు. వీటికి సమాధానమిచ్చేందుకు మనోజ్ జనవరి 19న కూడా కొంగర కలాన్‌లోని కలెక్టరేట్‌కు వచ్చారు. అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ ఎదుట విచారణకు హాజరయ్యారు. మోహన్‌బాబు ప్రతినిధి గత నెల కలెక్టరేట్‌కు వచ్చి తనను కలిసి కుమారులు, ఆస్తుల గురించి వివరించి ఫిర్యాదు చేశారని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి చెప్పారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ఆధారంగా విచారణ నిర్వహించేందుకు ట్రైబ్యునల్ కార్యాలయం ద్వారా మనోజ్‌కు నోటీసులు పంపించామని తెలిపారు.

**వందల కోట్లు పెట్టి సినిమా ఎలా తీస్తున్నారు**

తన తండ్రి, అన్నదమ్ముల మధ్య ఎలాంటి ఆస్తి తగాదాలు లేవని మంచు మనోజ్ మీడియాకు స్పష్టం చేశారు. తమ విద్యాసంస్థలు, ట్రస్ట్‌లో విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని వ్యతిరేకించినందుకే అన్నయ్య మంచు విష్ణు, నాన్న మోహన్‌బాబును అడ్డుపెట్టుకుని నాటకమాడుతున్నారని ఆరోపణలు చేశారు. తమ వద్ద డబ్బుల్లేవ్ అంటున్న తండ్రి, అన్నయ్యలు రూ.వందల కోట్ల బడ్జెట్ తో సినిమాలు ఎలా తీస్తున్నారని ప్రశ్నించారు. కుటుంబ సభ్యులు, విద్యార్థులు, బంధువుల కోసమే తాను పోరాడుతున్నానని, ఆస్తుల కోసం కాదని తెలిపారు.



# రాజస్థాన్‌లోని బికనీర్‌లో భూకంపం

- భయాందోళనల్లో జనం
- రిక్టార్ స్కేల్ పై తీవ్రత 3.6గా నమోదు
- నష్టం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు


**మహా :** రాజస్థాన్‌లోని బికనీర్‌లో భూకంపం సంభవించింది. వాతావరణ శాఖ ెలిపిన వివరాల ప్రకారం బికనీర్ సహా పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 12.58 గంటలకు భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 3.6గా నమోదైంది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం నమోదైందని అధికారులు తెలిపారు. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ (ఎన్ఎస్‌సీ) వెబ్‌సైట్ ప్రకారం, ఈ భూకంప కేంద్రం బికనీర్ సమీపంలో భూమికి పది కిలోమీటర్ల దిగువన సంభవించింది. అదే సమయంలో రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 3.6 గా నమోదైంది. ఇది అజ్మీర్‌కు ఉత్తర వాయువ్యంగా 169 కిలోమీటర్ల దూరంలో ఉంది. భూకంపం కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదని అధికారులు తెలిపారు. అయితే కొన్ని చోట్ల స్థానికులు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.



# ఏపీకి నాలుగు అంబులెన్స్‌లు విరాళమిచ్చిన నటుడు సోనూసూద్

## తెలుగు పరిశ్రమకు దూరం కాలేదని వివరణ

అత్యవసర సమయాల్లో రోగులను ఆస్పత్రికి తరలించేందుకు, సుదూర ప్రాంతాల్లో క్లిష్టమైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా సోనూ సూద్ ఫౌండేషన్ నాలుగు అంబులెన్సులను ముఖ్యమంత్రి చంద్రబాబుకు అప్పగించింది. అంబులెన్స్‌లను ఇచ్చిన సోనూసూద్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు సైతం అత్యవసర వైద్య చికిత్సలు, అత్యాధునిక సౌకర్యాలతో వైద్యం అందేలా ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ఆశయంలో 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి కావడంపై ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. తాము అందించిన అంబులెన్సులతో ఆపదలో ఉన్నవారికి భరోసా లభిస్తుందని సోనూసూద్ ఆశాభావం వ్యక్తం చేశారు.నటుడిగా తనపై ప్రేమ చూపించిన తెలుగు ప్రజలందరికీ సోనూ సూద్ కృతజ్ఞతలు తెలిపారు. వైద్య సదుపాయాలు సరిగ్గా లేని ప్రాంతాల కోసం నాలుగు అంబులెన్సులను ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వానికి ఇచ్చినట్టు వివరించారు. అంబులెన్సులు ప్రజల ప్రాణాలను కాపాడటంలో ప్రభుత్వానికి ఉపకరిస్తాయని చెప్పారు. కొన్ని జిల్లాల్లో మారుమూల ప్రాంతాలకు ఈ వైద్య సదుపాయం అవసరం అవుతుందని, రహదారులు లేని ప్రాంతాలకు వెళ్లి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడాలని కోరుకుంటున్నట్టు వివరించారు. సమాజానికి తిరిగి ఇవ్వాలన్న తపనే నన్ను ఇలా నడిపిస్తోందని చెప్పారు. కోవిడ్ సమయం నుంచి సీఎం చంద్రబాబుతో నేను టచ్ లో ఉన్నానని, ఇప్పుడు స్వయంగా బాబె ఆశీర్వాదం తీసుకున్నానని చెప్పారు.



# కాలుజారి కింద పడిపోయిన మేయర్ విజయలక్ష్మి

## తప్పిన ప్రమాదం

**వీడియో వైరల్**

**హైదరాబాద్ సిటీ, మహా:** హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి ప్రమాదం తప్పింది. నగరంలో సుందరీకరణ పనుల్లో భాగంగా పర్యటన చేస్తుండగా.. పంజాగుట్ట నాగార్జున సర్కిల్ వద్ద ఆమె కాలు జారీ కిందపడిపోయారు. ఆమెకు స్వల్పంగా గాయాలైనట్లు తెలుస్తోంది. వెంటనే అప్రమత్తమైన కాంగ్రెస్ నేతలు ఆమెను పైకి లేపారు. ఆ తర్వాత ఆమె నడుచుకుంటూ ముందుకు సాగారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది. నెటిజన్లు ఈ అంశంపై భారీగా కామెంట్లు చేస్తున్నారు.

# గ్రూప్-1కు రైట్ రైట్.. ఇక ఫలితాల ప్రకటనే

## సుప్రీం గ్రీన్ సిగ్నల్.. తెలంగాణలో సరికొత్త చరిత్ర

**తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 11 సంవత్సరాల తర్వాత మొట్టమొదటి గ్రూప్-1 నియామకాలు ఇవే**




**హైదరాబాద్, మహా :** గ్రూప్ 1 ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్ 1పై దాఖలైన రెండు పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. వివిధ రకాల అభ్యంతరాలతో అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం వాటిని కొట్టివేసింది. దీంతో ఫలితాల విడుదలకు అడ్డంకులన్నీ తొలిగిపోయాయి. తెలంగాణ రాష్ట్రంలో తొలి గ్రూప్ 1 పోస్ట్ల భర్తీ ద్వారా రేవంత్ సర్కార్ చరిత్ర క్రియేట్ చేయనుంది. గతంలో గ్రూప్ 1 నియామకాలకు సంబంధించి పలువురు అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే వారి పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ అభ్యర్థులు దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన సుప్రీంకోర్టు.. పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది. కేసుల అడ్డంకులు తొలగిపోవడంతో టీజీపీఎస్సీ త్వరలో గ్రూప్ 1 ఫలితాలు విడుదల చేయనుంది. కాగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 11 సంవత్సరాల తర్వాత మొట్టమొదటి గ్రూప్ 1 నియామకాలు ఇవే కావడం విశేషం.

EDITORIAL
సంపాదకీయం

# ట్రంప్ తెచ్చిన ప్రపంచ యుద్ధం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ వాణిజ్య రంగంలో సరికొత్త యుద్ధం తీసుకొచ్చారు. ట్రంప్ ముందునుండీ చెప్పినట్లుగానే పొరుగు దేశాలైన మెక్సికో, కెనెడాలతోపాటు చైనాపై కూడా సుంకాల కొరడాను ఝుళిపించారు. మెక్సికో, కెనడా నుంచి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై 25 శాతం సుంకం, చైనా నుంచి వచ్చే అన్ని ఉత్పత్తులపై 10 శాతం సుంకం విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. చైనా, మెక్సికో, కెనడా దేశాలు అమెరికాకు అతిపెద్ద వాణిజ్య భాగస్వామ్య దేశాలు . ట్రంప్ చెప్పినంత పని చేయడంతో ఉలిక్కిపడిన కెనెడా, మెక్సికో ప్రతీకార చర్యలకు దిగాయి. దేశాల మధ్య వాణిజ్యవార్ ప్రపంచప్రజలపై పెనుప్రభావం చూపనుంది. కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో, అమెరికా ఉత్పత్తులపై తాము కూడా 25% సుంకం విధిస్తామని ప్రకటించారు. మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్బామ్ కూడా వాషింగ్టన్పై ప్రతీకార సుంకాలు విధించేందుకు సిద్ధమని తెలిపారు. చైనా అమెరికాపై ప్రపంచ వాణిజ్య సంస్థలో ఫిర్యాదు చేస్తామని ప్రకటించింది. ట్రంప్ చర్య వల్ల అక్రమ వలసలు, ఫెంటానిల్ రవాణా కట్టడయ్యే అవకాశాలు ఎంతమేరకు ఉన్నాయన్నది పక్కన పెడితే, ఈ వాణిజ్య యుద్ధం వల్ల ద్రవ్యోల్బణానికి రెక్కలొచ్చే ముప్పు ఎదురవుతుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. నిత్యావసరాల ధరలు మరింత పెరిగి, అమెరికన్ల జీవనం కష్టతరమవుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇతర దేశాలు కూడా ప్రతీకార చర్యలకు దిగితే, ఈ వాణిజ్య యుద్ధం ప్రపంచవ్యాప్తంగా ప్రతికూల ప్రభావాలు చూపే అవకాశం ఉంది. ట్రంప్ తాజా సుంకాలు విధించేందుకు వీలుగా ముందు జాతీయ ఆర్థిక అత్యవసర స్థితిని ప్రకటించారు. ఆ తర్వాత, అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం ప్రకారం తన అధికారాలను ఉపయోగించుకుని కెనడా, మెక్సికో, చైనా ఉత్పత్తులపై అసాధారణ సుంకాలు విధించారు. ఈ సుంకాలు మంగళవారం నుంచి అమల్లోకి వస్తాయి. "అమెరికన్లను రక్షించడానికి ఈ సుంకాలు అవసరం. ఫెంటానిల్ అక్రమ తయారీ, ఎగుమతిని అడ్డుకోవడానికి మెక్సికో, కెనెడా, చైనాలపై ఒత్తిడి పెంచడమే ఈ చర్యల లక్ష్యం" అని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' అకౌంట్ లో పేర్కొన్నారు. కెనడా నుంచి దిగుమతి అయ్యే సహజ వాయువు, చమురు, విద్యుత్తుపై మాత్రం 10% సుంకం మాత్రమే విధించనున్నట్లు ట్రంప్ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఏ దేశమైనా ప్రతీకార చర్యలకు దిగితే, సుంకాలను మరింత పెంచేందుకు వీలుగా ఈ ఉత్తర్వులో ప్రత్యేక నిబంధనను చేర్చారు. అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా నిలబెట్టడానికి ఈ ఇబ్బందులను తట్టుకోక తప్పదని వ్యాఖ్యానించారు. ట్రంప్ తాజా చర్యపై కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో విచారం వ్యక్తం చేశారు. అఫ్ఘానిస్తాన్లో అమెరికా సైన్యానికి మద్దతుగా కెనడా సైన్యం కూడా పోరాడిన సంగతి గుర్తుచేశారు. అగ్నిపర్వతాలు బద్దలైన వేళ, హరికేన్ల వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో అమెరికాకు అండగా కెనడా నిలిచిందన్నారు. తాము చేసిన సాయానికి ఇదే ప్రతిఫలమా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా నుంచి దిగుమతి అయ్యే ఆల్కహాల్, పండ్లు సహా 15,500 కోట్ల డాలర్ల విలువైన ఉత్పత్తులపై కెనడా కూడా 25% సుంకం విధించనున్నట్లు ప్రకటించారు. ఇందులో 3 వేల కోట్ల డాలర్ల విలువైన ఉత్పత్తులపై మంగళవారం నుంచి, మిగిలినవాటిపై 21 రోజుల తర్వాత సుంకం అమల్లోకి వస్తుందని తెలిపారు. ఆల్కహాల్, దుస్తులు, బూట్లు, గృహోపకరణాలు, ఫర్నిచర్ వంటి పలు ఉత్పత్తులు ఈ సుంకం పరిధిలోకి వస్తాయని చెప్పారు. మొత్తంగా అటు ట్రంప్ మొదలుపెట్టిన తుంటరి ఆటతో ఇటు కెనడా, మెక్సికో, ఇంకోవైపు చైనా కూడా తీవ్రస్థాయిలో ఆగ్రహం ప్రదర్శిస్తున్నాయి. ఇంతకింతా అనుభవిస్తారంటూ శాసనార్థాలు పెడుతున్నారు. పనామా కాలువపై కూడా కన్నేసి ట్రంప్ చేస్తున్న హంగామాకు కొదువేలేదు. ట్రంప్ చర్యల వల్ల దేశంలో ఇంధన ధరలు పెరిగే ముప్పుందని అమెరికా పెట్రోలియం ఇన్స్టిట్యూట్ హెచ్చరించింది. అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా ట్రంప్ చర్యను విమర్శించింది. ఈ వాణిజ్య యుద్ధం వల్ల అమెరికా ఆర్థిక వృద్ధి మందగించే అవకాశం ఉందని యేల్ యూనివర్సిటీలోని బడ్జెట్ ల్యాబ్ విశ్లేషించింది. ఎన్నికల ప్రచారంలో నిత్యావసరాలు, గ్యాసోలిన్, వాహనాలు, ఇళ్ల ధరలు తగ్గిస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు. కానీ ఈ వాణిజ్య యుద్ధం వల్ల ధరలు పెరిగే ముప్పు ఎదురవుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ట్రంప్ ఉత్తర్వును డెమోక్రాట్లు తప్పుబట్టారు. అయితే, దేశ భద్రత గురించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఈ చర్యల ద్వారా నిలబెట్టుకున్నట్లు ట్రంప్ మద్దతుదారులు చెబుతున్నారు. యురోప్ యూనియన్ నుంచి దిగుమతి అయ్యే కంప్యూటర్ చిప్స్, ఉక్కు, చమురు, సహజ వాయువు, రాగి, ఔషధాలపై కూడా సుంకాలు విధించే అవకాశం ఉందని ట్రంప్ సూచించారు. ఇండియా నుంచి అమెరికా చేసుకునే దిగుమతులపై సుంకాలు పెంచలేదు. ఇటీవలే ఆయన బ్రిక్స్ దేశాలపై సుంకాలు, ఆంక్షలు విధించే అవకాశముందని కూడా చెప్పారు. బ్రిక్స్ దేశాలలో చైనా, భారత్, రష్యా, బ్రెజిల్ ప్రధానమైనవి. అయినప్పటికీ భారతదేశంపై చర్యలు తీసుకోలేదు. ట్రంప్ సుంకాల జాబితా మరిన్ని దేశాలు చేరే అవకాశం ఉంది. అయితే ట్రంప్ సుంకాలు విధిస్తే మేం తక్కువ తిన్నామా అని అవీ విధించే అవకాశాలున్నాయి. ఫలితంగా మళ్ళీ ప్రపంచంలో ఆర్థిక ఆందోళనలు, వాణిజ్యయుద్ధాలు సంభవించే ప్రమాదాలు పొంచి ఉన్నాయి.



# తెలుగు రాష్ట్రాలకు అమృతమే

## తెలంగాణకు 40.. ఏపీకి 73

(మహా ప్రత్యేకం) కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అమృత్ స్టేషన్స్ పథకంలో భాగంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పలు రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు. ఇరు రాష్ట్రాల్లో 117 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నట్లు కేంద్రం తెలిపింది. దేశ వ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసేందుకు అమృత్ స్టేషన్స్ పథకాన్ని తీసుకొచ్చింది కేంద్ర ప్రభుత్వం. ఈ పథకంలో భాగంగా దేశ వ్యాప్తంగా 1,275 స్టేషన్లను అప్ గ్రేడ్ చేయడంతో పాటు ఆధునీకరించనున్నట్లు తెలిపింది.

**ఈ పథకంలో ఉపయోగం ఏంటి**

- రైల్వే స్టేషన్లలో యాక్సెసిబిలిటీని మెరుగుపరుస్తారు
- వెయిటింగ్ రూమ్స్, టాయిలెట్స్ ఆధునీకరిస్తారు. ఏర్పాటుచేస్తారు.
- అవసరమైన లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేస్తున్నారు.
- ఉచిత వైఫై లాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు.
- రైల్వే స్టేషన్లను ఆహ్లాదకర రీతిలో అభివృద్ధి పరుస్తున్నారు.
- స్టేషన్లకు ఆధునిక హంగులద్దుతారు

**తెలంగాణలో 40 రైల్వే స్టేషన్లు అభివృద్ధి**

తెలంగాణలో అమృత్ స్టేషన్స్ స్కీమ్ లో భాగంగా మొత్తం రూ. 1,992 కోట్లతో 40 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో ఆదిలాబాద్, బాసర, బేగంపేట, భద్రాచలం రోడ్, గద్వాల్, హాఫీజ్ పేట, హైటెక్ సిటీ, ఉప్పుగూడ, హైదరాబాద్, జడ్చర్ల, జనగాం, కాచిగూడ, కామారెడ్డి, కరీంనగర్, కాజీపేట జంక్షన్, ఖమ్మం, లింగంపల్లి, మధిర, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మలక్ పేట, మల్కాజ్ గిరి జంక్షన్, మంచిర్యాల, మెదక్, మేడ్చల్, మిర్యాలగూడ, నల్లగొండ, నిజామాబాద్ జంక్షన్, పెద్దపల్లి జంక్షన్, రామగుండం, సికంద్రాబాద్, షాద్ నగర్, జోగులాంబ, తాండూర్, ఉందానగర్, వికారాబాద్, వరంగల్, యాదాద్రి, యాకత్ పురా, జహీరాబాద్ రైల్వే స్టేషన్లు ఉన్నాయి. వీటిలో సింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు రూ. 715 కోట్లు కేటాయించారు. హైదరాబాద్ కు రూ. 237 కోట్లు కేటాయించారు.




**ఏపీలో 73 రైల్వే స్టేషన్ల అభివృద్ధి**

ఇక ఏపీలో అమృత్ స్కీమ్ లో భాగంగా 73 రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం రూ. 2,051 కోట్లు కేటాయించింది. వీటిలో ఆందోని, అనకాపల్లి, అనంతపూర్, అనపర్తి, అరకు, బాపట్ల, భీమవరం టౌన్, బొబ్బిలి జంక్షన్, చీపురుపల్లి, చీరాల, చిత్తూరు, కడప, కంబం, ధర్మవరం, డోన్, దొనకొండ, దువ్వాడ, ఎలిమంచిలి, ఏలూరు, గిద్దలూరు, గూటీ, గుడివాడ, గూడూర్, గుండాల, గుంటూరు, హిందూపూర్, ఇచ్చాపురం, కదిరి, కాకినాడ టౌన్ జంక్షన్, కొత్తవలస జంక్షన్, కుప్పం, కర్నూల్ సిటీ, మాచర్ల, మచిలీపట్నం, మదనపల్లె రోడ్, మంగళగిరి, మంత్రాలయం రోడ్, మార్కాపురం రోడ్, నందికొట్కూర్ జంక్షన్, నంద్యాల జంక్షన్, నర్సాపూర్, నర్సరావుపేట, నౌపడ జంక్షన్, నెల్లూరు, నిడదవోలు జంక్షన్, ఒంగోలు, పాకాల జంక్షన్, పలాస, పార్వతీపురం, పిగుడురాళ్ల, పీలేర్, రాజమండ్రి, రాజంపేట, రాయనపాడు, రేణిగుంట, రేపల్లె, సామర్లకోట, సత్తెనపల్లి, సత్యసాయి ప్రశాంతి నిలయం, సింహాచలం, సింగరాయకొండ, శ్రీకాళహస్తి, శ్రీకాకుళం రోడ్, సుళ్లూరుపేట, తాడేపల్లిగూడెం, తాడిపత్రి, తెనాలి, తిరుపతి, తుని, విజయవాడ, వినుకొండ, విశాఖపట్నం, విజయనగరం జంక్షన్ రైల్లే స్టేషన్లను డెవలప్ చేస్తున్నారు. వీటిలో విశాఖపట్నం స్టేషన్ కు రూ. 446 కోట్లు, నెల్లూరు రైల్వే స్టేషన్ కు రూ. 103 కోట్లు, తిరుపతి రైల్వే స్టేషన్ కు రూ. 312 కోట్లు, రాజమండ్రికి రూ. 271.43 కోట్లు కేటాయించింది.




# ఫిబ్రవరి 12 నుండి మేడారం మినీజాతర

## నాలుగు రోజుల జాతరకు 20 లక్షల మంది



**మహా:** మేడారం సమ్మక్కసారలమ్మ జాతర ఆసియా ఖండంలో అతిపెద్ద ఆదివాసి జాతర. ఇది మహాశివరాత్రి పౌర్ణమి రోజున రెండేళ్లకు ఒకసారి జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా, తాడ్వాయి మండలం, మేడారం గ్రామంలో జరిగే ఈ జాతరకు భక్తులు కోటికి పైగా తరలివస్తారు. ఈ వన దేవతలను దర్శించుకునేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, ఒడిశా దేశ నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. 2025 ఫిబ్రవరి 12 నుంచి మేడారం మినీ జాతర జరగనుంది. నాలుగు రోజులపాటు ఈ మినీ జాతర కొనసాగనుంది. రెండేళ్లకోసారి మేడారం మహా జాతర జరుగుతుండగా అధిక సంఖ్యలో భక్తులు వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. మహా జాతర జరిగిన మరుసటి సంవత్సరం మినీ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సంవత్సరం ఫిబ్రవరి 12,13,14,15వ తేదీల్లో మినీ జాతర నిర్వహించనున్నట్లు ఇప్పటికే ఆలయ పూజారులు దేవాదాయ శాఖకు లేఖ రాశారు. నాలుగు రోజుల పాటు జరిగే మినీజాతరకు దాదాపు 20లక్షల మంది హాజరయ్యే అవకాశముంది.

రచనలకు ఆహ్వానం
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
7436939999

# బ్రౌన్ రైస్ ప్రతిరోజూ ఒకపూట తినడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు

బ్రౌన్ రైస్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అందుకే దంపుడు బియ్యం తినడం ఎంతో ఆరోగ్యకరమని చెబుతారు. ప్రతి రోజూ ఒకపూట బ్రౌన్ రైస్ తినడం వల్ల మలబద్ధకాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఒక కప్పు బ్రౌన్ రైస్ తింటే చాలు త్వరగా పొట్ట నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఈ దంపుడు బియ్యం తినడం వల్ల మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఈ బ్రౌన్ రైస్‌లో ఫైటోకెమికల్స్, ఫ్లేవనాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని నివారించడంలో సహాయపడతాయి. ప్రతిరోజూ రెండు పూటలా బ్రౌన్ రైస్ తినలేకపోతే కనీసం ఒకపూటైనా తినేందుకు ప్రయత్నించాలి. ఇలా తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది**

ఫైబర్ అధికంగా ఉండటం వల్ల మలబద్ధకాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. బ్రౌన్ రైస్ కొంచెం తిన్నా చాలు పొట్ట నిండిన అనుభూతిని కలిగిస్తుంది. మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

**బరువు తగ్గడానికి సహాయపడుతుంది**

బ్రౌన్ రైస్ తినడం వల్ల బాడీ మాస్ ఇండెక్స్ (బిఎమ్ఐ), కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో సహాయపడుతుంది. అదే సమయంలో హెచ్డిఎల్ (మంచి) కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. బరువు త్వరగా తగ్గాలనుకుంటే వెంటనే దంపుడు బియ్యం తినడం ప్రారంభించండి.

**నరాల రక్షణ**

బ్రౌన్ రైస్ మెదడును ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తుంది. తద్వారా పార్కిన్సన్ వంటి నాడీ సంబంధిత రుగ్మతల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇది నరాలకు బలాన్ని, శక్తిని ఇస్తుంది.

**గుండె ఆరోగ్యం**

దంపుడు బియ్యంలో మెగ్నీషియం, ప్రోయాంతోసైనిడిన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి, కొరోనరీ హార్ట్ డిసీజ్ నుండి రక్షించడానికి సహాయపడతాయి.

**తల్లి ఆరోగ్యం**

మొలకెత్తిన బ్రౌన్ రైస్ తినడం వల్ల పాలిచ్చే తల్లుల మానసిక స్థితి మెరుగుపడుతుంది. డిప్రెషన్ బారిన పడకుండా కాపాడుతుంది. అలసట నుండి ఉపశమనం పొందడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది.

**మంచి నిద్ర**

బ్రౌన్ రైస్ తినడం వల్ల మెలటోనిన్, సెరోటోనిన్ హార్మోన్లు ఉత్పత్తి అవుతాయి. ఇది నిద్ర నాణ్యతను మెరుగుపరచడానికి, నిద్రా రుగ్మతలను నియంత్రించడానికి సహాయపడుతుంది.

**ఎముకల ఆరోగ్యం**

ఈ బియ్యంలో ఉండే అధిక మెగ్నీషియం కంటెంట్ కారణంగా, బ్రౌన్ రైస్ ఎముక వ్యవస్థకు శక్తిని ఇవ్వడానికి, ఆర్థరైటిస్ వంటి ఎముకల వ్యాధి వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.



## డయాబెటిస్ ఉంటే

మధుమేహంతో బాధపడేవారు ప్రతిరోజూ బ్రౌన్ రైస్ తింటే ఎంతో మంచిది. ఇది డయాబెటిస్ ను నియంత్రణలో ఉంచుతుంది. ఈ బియ్యం తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. కాబట్టి వీటిని తినడం వల్ల అంతా మంచే జరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి, ఇన్సులిన్ వల్ల వచ్చే చిక్కులను తగ్గించడానికి సహాయపడుతుంది. అందువల్ల ఇది డయాబెటిస్, హైపర్గ్లైసీమియా ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది.



## వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమం
# వాల్ పోస్టర్ల విడుదల

**మంచిర్యాల మహా :** ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ సాధనకై నిర్వహించ తలపెట్టిన వేల గొంతులు లక్ష డప్పుల సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్పీఎస్ జిల్లా కార్యదర్శి రసాపాక మల్లేష్ కోరారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి వాల్ పోస్టర్ లను విడుదల చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. మాదిగలు,మాదిగ ఉపకులాలకు వర్గీకరణ లేక విద్య, ఉద్యోగాలలో తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఇకనైనా ప్రభుత్వం వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి మాదిగలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు చాకినరపు మల్లేష్, టౌన్ ప్రెసిడెంట్ తగరం మల్లేష్.తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



ఆదిలాబాద్ మహా : నిర్మల్ జిల్లాలోని బాసర శ్రీ జ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయం వసంత పంచమిని పురస్కరించుకుని భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారి జన్మదినం కావడంతో చదువుల తల్లిని దర్శించుకునేందుకు భారీగా భక్తులు పోటెత్తారు. అమ్మవారి దర్శనం కోసం అర్ధరాత్రి నుంచే క్యూలైన్ల వద్ద తాకిడి పెరిగింది. తమ పిల్లలకు అక్షర శ్రీకారం చేయించేందుకు తరలివచ్చిన చిన్నారులు వారి కుటుంబాలతో ఆలయంలో సందడి నెలకొంది. వేకువ జాము నుండే అక్షరాభ్యాస పూజలు మొదలుపెట్టారు. భక్తుల రద్దీకనుగుణంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసారు. భక్తులు ఇబ్బందులు పడకుండా అదనంగా మరికొన్ని అక్షరాభ్యాస కౌంటర్లు ఏర్పాటు చేసారు.అటు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. దాదాపు 300 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.



# ఆదిలాబాద్ కు కేంద్రమిచ్చింది గుండు సున్నా

..కందిశ్రీనివాస రెడ్డి

## బడ్జెట్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులతో ధర్నా

■ నల్ల కండువాలు ధరించి నిరసన..కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు ఆఫీస్ నుండి ర్యాలీ
బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు..బడ్జెట్ ప్రతుల దహనం




**ఆదిలాబాద్ మహా:** కేంద్రం బడ్జెట్ లో ఆదిలాబాద్ కు గుండు సున్నా ఇచ్చిందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పై విమర్శలు కురిపించారు. టీపీసీసీ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నల్ల కండువాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు.కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం నుండి భారీ ర్యాలీ తీసారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేసారు.స్థానిక బీజేపీ ఎంపీ ,ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినదించారు. అనంతరం బడ్జెట్ ప్రతులను దహనం చేసారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన తాజా బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. ఆదిలాబాద్ ప్రజలు నలుగురు ఎమ్మెల్యేలను ఒక ఎంపీ ని ఓట్లేసి గెలిపిస్తే ఏం చేశారని మండిపడ్డారు. జీఎస్టి రూపంలో ప్రజలను పీల్చి పిప్పిచేసి వసూలు చేసిన కోట్లాది రూపాయలకు బదులుగా బడ్జెట్లో గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు.బడ్జెట్ ఆదిలాబాద్ నుండి కేంద్రానికి ఎంత వెళ్లింది బదులుగా కేంద్రం ఆదిలాబాద్ కు తిరిగి ఏమిచ్చిందో బహిరంగా చర్చకు తాను సిద్ధమని ఇక్కడి ఎంపీ, ఎమ్మెల్యే సిద్ధమా అని ప్రశ్నించారు.జిల్లా వాసుల చిరకాల వాంఛ అయిన అదిలాబాద్ టు ఆర్మూర్ రైల్వే లైన్ ,సీసీఐ పునరుద్ధరణ , విమానాశ్రయ ఏర్పాటు , టెక్స్ టైల్ పార్క్ లాంటి అభివృద్ధి పనులకు బడ్జెట్ లో నిధులు కేటాయించ లేదన్నారు. ఇది ఆదిలాబాద్ కు జరిగిన తీవ్ర అన్యాయంగా ఆయన పరిగణించారు . బడ్జెట్ లో మార్పులు చేర్పులు చేసి ఆదిలాబాద్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేసారు. బడ్జెట్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదిలాబాద్ జిల్లాకు నిధులు తీసుకు రావడంలో ఇక్కడ ఆ పార్టీ నుండి గెలిచిన ఎంపీ ఎమ్మెల్యేలు విఫలమయ్యారని మండి పడ్డారు. జిల్లా ప్రజలు మంచి జరుగుతుందని నమ్మి ఓట్లేసి గెలిపిస్తే కనీసం ఒక్క పనికి కూడా నిధులు తేలేదన్నారు . ఫెయిల్యూర్ కి నైతిక బాధ్యత వహించి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన బీజేపీ ఎంపీ ఎమ్మెల్యేలు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ రావు పటేల్,జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపల్లి నగేష్,బేల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫైజల్లా ఖాన్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని,కౌన్సిలర్లు ఆవుల వెంకన్న,కలాల శ్రీనివాస్,బండారి సతీష్,సంద నర్సింగ్,యెల్మెల్వార్ రామ్ కుమార్, భూమన్న,జాఫర్ అహ్మద్,నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, ఎం. ఏ షకీల్,కిజర్ పాషా, మొహమ్మద్ రఫీక్,ఎం.ఏ కయ్యుమ్,అల్చెట్టి నాగన్న,బండి దేవిదాస్ చారి,యెల్టి భోజా రెడ్డి,నానాజీ పటేల్ వైద్య,ఇజ్జగిరి సంజయ్ కుమార్,మానే శంకర్, ప్రభాకర్,సాహెబ్రావు, శ్రీ రామ్,అతిక్ ఉర్ రహమాన్, మహిళా నాయకురాలు శ్రీలేఖ ఆదివాసీ,దేశెట్టి ప్రభావతి,నల్వాల సుమ,రమ, మంథకిని,అఫ్రోజ భారీ సంఖ్యలో ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రతిభ వున్న పోలీస్ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం
### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్, మహా:** పోలీస్ విధులు అంటేనే 24 గంటలు ఒత్తిడితో కూడుకున్న విధి నిర్వహణ. ఒత్తిడి నుండి కాస్త ఉపశమనం కలిగించే విధంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ పరిధిలోని పోలీసులకు క్రీడల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ క్రీడాకారులకు సూచించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం ముగిసిన రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ మీట్ లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన అభినందన సభకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరయ్యి పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ వ్యక్తిగతంగా కలిసి వారికి అభినందనలు తెలిపారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర స్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచినందుకు ముందుగా క్రీడాకారులకు అభినందనలు



తెలుపుతూ పూర్తి స్థాయిలో క్రీడలకు సమయాన్ని కేటాయించే పోలీస్ అధికారులకు పూర్తి స్థాయి సహాయ సహకారాలను అందజేయడం జరుగుతుందని. ముఖ్యంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని. రాబోవు జాతీయ స్థాయిలో ఇదే రీతిలో ప్రతిభను ఉత్సాహాన్ని కనబరుస్తారని సిపి ఆశభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి రవి, ఏసిపిలు నాగయ్య,పార్ధసారధి, సురేంద్ర, మధుసూధన్,అనంతయ్య, ఆర్. చంద్రశేఖర్,శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.

## సౌరశక్తితో రైతులకు ఆదాయం పెరుగుతుంది

**ములుగు, మహా :** ప్రభుత్వం కల్పిస్తున్న సౌరవిద్యుత్ ఉత్పత్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ములుగు జిల్లాలోని రైతులు బంజరు భూములు, వ్యవసాయానికి అనుగుణంగా లేని భూముల్లో సౌరశక్తిని ఉత్పత్తి చేసి ఆదాయాన్ని పొందవచ్చని టీజీఎన్పీడీసీఎల్ ములుగు డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల లబ్ధిదారుల నుంచి సోలార్ ప్లాంట్లు పెట్టుకోవడానికి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. 4000 మెగా వాట్ల సోలార్ ప్లాంట్లు అందుబాటులోకి వచ్చాయని, జిల్లాలో 500 కిలో వాట్ల నుంచి 2 మెగా వాట్ల వరకు ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ఒక మెగావాట్ పవర్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు 3.5 నుంచి 4 ఎకరాల భూమి అవసరం ఉంటుందని డీఈ పేర్కొన్నారు. రైతులు దరఖాస్తు నమోదు చేసుకోవడానికి www.tgredco.telangana.gov.in వెబ్సైట్లో లాగిన్ కావాలని కోరారు. ఆసక్తిగల రైతులు ఈనెల 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. టీజీ రెడ్కో డీజీఎం 6304903933, జీఎం 9000550974 నెంబర్లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు.

# నాటుసారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్, పోలీసుల ఆకస్మిక దాడులు

■ ములుగు, వెంకటాపూర్ లో 46లీటర్ల నాటుసారాయి స్వాధీనం..8మందిపై కేసు నమోదు




**ములుగు, మహా :** ములుగు, వెంకటాపూర్ మండలాల్లో ఎక్సైజ్, ఎన్ఫోర్స్ మెంట్, పోలీసు శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. సోమవారం స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు,స్థానిక ఎక్సైజ్ అధికారులు, పోలీసులతో కలిసి ములుగు మండలం మల్లంపల్లి, జాకారం, అబ్బాపూర్, శ్రీరాములపల్లి, వెంకటాపురం మండలంలోని ఇంచించెర్వుపల్లి, మల్లయ్యపల్లి, నల్లగుంట గ్రామాల్లో సామూహిక దాడులు నిర్వహించి 46లీటర్ల నాటు సారాతో పాటు 150కేజీల పంచదార, 4కేజీల ఈస్ట్ పౌడర్ స్వాధీనం చేసుకొని 1300ల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు హైదరాబాద్ ఎస్ టీఎఫ్ టీమ్ లీడర్ ప్రదీప్‌రావు వెల్లడించారు. మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని 8మందిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామన్నారు. స్వాధీనం చేసుకున్న సామాగ్రి విలువ సుమారు రూ .5లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్టీఎఫ్ ఎస్సై బాలరాజు, ములుగు ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ సుధీర్, భూపాల్‌పల్లి డీటీఎఫ్ రాజసమ్మయ్య, లింగయ్య, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రజిత, ములుగు, వెంకటాపూర్ సివిల్ పోలీసులు పాల్గొన్నారు. నాటుసారా బట్టీలపై దాడులు నిర్వహించడం పట్ల ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి సిబ్బందిని అభినందించారు.

## భగీరథ మహర్షి విగ్రహం ఏర్పాటుకు సహకరించాలి
### మాజీ మంత్రి ని కలిసిన సగర సంఘం అధ్యక్షుడు మార్క్ సతీష్



**మీర్‌పేట్, మహా:** భగీరథ మహర్షి విగ్రహం ఏర్పాటు చేయాలని మహేశ్వరం నియోజకవర్గం ఎంఎల్ఏ సబితా ఇంద్రారెడ్డిని కోరినట్లు రంగారెడ్డి జిల్లా సగర సంఘం అధ్యక్షులు మార్క సతీష్ సగర కోరారు.సోమవారం ఆమె కార్యాలయంలో కలిసి భగీరథ మహర్షి విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని కోరారు.ఎంఎల్ఏ సానుకులంగా స్పందించి 15 రోజులలో కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,మీర్పేట్ సంఘం అధ్యక్షులు ధనరాజ్ ఇతర సగర సంఘం సభ్యులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రానిది సవతి తల్లి ప్రేమ



**ములుగు, మహా :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సవతి తల్లి ప్రేమ కనబర్చిందని, తెలంగాణకు మొండిచేయి చూపించిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ విమర్శించారు. సోమవారం ములుగులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5శాతం ఉన్నప్పటికీ ఆ మేరకు నిధులు కేటాయించలేదని ఆరోపించారు. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయని, కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. బీజేపీకి 8ఎంపీలను ఇచ్చిన తెలంగాణ ప్రజలకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసిందని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై వివక్ష చూపించారన్నారు. అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలను పంపినా బుట్టదాఖలు చేశారన్నారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా మోడీ సర్కార్ వ్యవహరిస్తోందని, తెలంగాణ రాష్ట్రం ఎంతో సహాయపడుతుంటే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం పట్ల వివక్ష చూపిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవిచందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ.చాంద్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, నాయకులు వంగ రవి, శానబోయిన అశోక్, బొక్క సత్తిరెడ్డి, దోలి రమేష్, రేవంత్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఓం ప్రకాష్, మావురపు తిరపతిరెడ్డి, భరత్, బండి శ్రీను, అశోక్ గౌడ్, రేగ కళ్యాణి, గుంటోజు పావని, తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాల పెంపుకు టాస్క్ ఉపయోగపడుతుంది

■ జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్..టాస్క్ తరగతులు ప్రారంభం






**ములుగు, మహా :** జిల్లాలోని యువతకు ఉద్యోగాలు సాధించేందుకు గాను నైపుణ్యాలు పెంచుకునేందుకు టాస్క్ శిక్షణా కేంద్రం ఎంతో ఉపయోగపడుతోందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. నైపుణ్యాలను పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు టాస్క్ రీజినల్ సెంటర్ లో టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. సోమవారం ములుగులో ప్రారంభమైన టాస్క్ శిక్షణా తరగతులను కలెక్టర్ దివాకర ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులకు శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని, నిరుద్యోగ యువతలో ప్రతిభ నైపుణ్యాలు పెంపొందించడానికి టాస్క్ ద్వారా శిక్షణ, ఉద్యోగ అవకాశాలు ఇస్తున్నారని అన్నారు. టెక్నికల్ విభాగంలో శిక్షణలో భాగంగా జావా ప్రోగ్రామింగ్, వెబ్ డెవలప్మెంట్, పైథాన్ ప్రోగ్రామింగ్, డేటాబేస్ అప్లికేషన్స్, సీ ప్రోగ్రామింగ్, డేటా స్ట్రక్చర్స్, అల్గోరిథమ్స్, సూడో కోడ్, ఫుల్ స్టాక్ అప్లికేషన్స్ మొదలగు కోర్స్ లలో ఉద్యోగ మెళకువలు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా కింగ్ పోటీ పరీక్షలకు (పీవో, క్లర్క్, స్పెషల్ లిస్ట్ ఆఫీసర్స్) అనగా ఐబీపీఎస్, ఎస్బీఐ, రూరల్ బ్యాంక్స్, కోఆపరేటివ్ బ్యాంక్స్ నోటిఫికేషన్స్ కి సంబంధించిన శిక్షణ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను అంది పుచ్చుకోవాలని యువతను కోరారు. టాస్క్ రీజినల్ సెంటర్ ద్వారా శిక్షణ తరగతులు కోర్సులకు సంబంధించి పూర్తి వివరాలకు 9618449360 నెంబరులో సంప్రదించాలని, తరగతులకు హాజరైన వారికి టాస్క్ ద్వారా జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు టాస్క్ రీజినల్ సెంటర్ హెడ్ నవీన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమలో క్లస్టర్ మేనేజర్ సుధీర్ తెలిపారు.



## పీఎంశ్రీ పథకం ద్వారా ఎంపికైన పాఠశాలల్లో మౌలిక వసతులపై దిశా నిర్దేశం
### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, మహా:** పీఎంశ్రీ పథకం ద్వారా ఎంపికైన ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ విసి సమావేశ మందిరంలో పీఎంశ్రీపథకంక్రిందజిల్లాలోఎంపికైన 16 ప్రభుత్వ పాఠశాలల ప్రిన్సిపాళ్లతో కంపోనెంట్ ల వారిగా మంజూరైన నిధులు, చేసిన వివిధ అభివృద్ధి పనులు, తదితర అంశాలపై కూలంకషంగా సమీక్షించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా(పీఎంశ్రీ) పథకం ద్వారా ఎంపికైన పాఠశాలల్లో చదివే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాల్లో ఉండేలా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే ఈ పథకానికి సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహణకు జిల్లాకు ఇప్పటివరకు కోటి 22 లక్షల 38 వేలు మంజూరయ్యాయని అన్నారు. ఈ నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, సైన్సు లేబరేటరీలు, లైబ్రరీల ఏర్పాటు, ఫిజికల్ ఫిట్నెస్ను, పెంపొందించేందుకు, గ్రీన్ స్కూల్, వెజ్ కిచన్ గార్డెన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలల్లో అమసరమైన మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. విద్యార్థులకు క్షేత్ర స్థాయిలో స్టడీ టూర్ కొరకు వెంటనే ప్రణాళికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈఓ జ్ఞానేశ్వర్, సెక్టోరల్ అధికారి వేణుగోపాల్, ప్రిన్సిపాళ్లు, డీఈఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ వేడుకల్లో కంది శ్రీనన్న
### నూతన వధూవరులను దీవించి కానుకల బహుకరణ



**ఆదిలాబాద్ మహా:** పెళ్లిళ్ల సీజన్ మాఘ మాసం ఆరంభం కావడంతో కళ్యాణ వేదికలన్నీ కళకళలాడుతున్నాయి.ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి తనపై అభిమానంతో ఆహ్వానించిన వారి వివాహాది శుభకార్యాలకు హాజరయ్యారు. కళ్యాణ మండపాలలో మిత్రులు , శ్రేయోభిలాషులు అభిమానులను ఆప్యాయంగా పలకరించారు. పట్టణంలోని పలు పంక్షన్ హాళ్ల లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులు పొల్కం వార్ శ్రీకాంత్, తేజశ్విని, బొమ్మకంటి శివమణి తనయశ్రీ , అర్ధాంగి సాయి కుమార్ అర్చన లను పిల్లా పాపలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించి కంది శ్రీనన్నపెళ్లి కానుకలను బహుకరించారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,బీసీ సంఘం జిల్లా ఉప అధ్యక్షులు మేకల అశోక్,తాలూకా పద్మశాలి సంఘం అధ్యక్షులు బొమ్మకంటి రమేష్,కైలాష్ నగర్ కౌన్సిలర్ యెల్మెల్వార్ రామ్ కుమార్,నాయకులు కొండూరి రవి,అల్చెట్టి నాగన్న,మొహమ్మద్ రఫీక్,మోర ఆశన్న,ఎల్మ రామ్ రెడ్డి,భూమన్న,అయాస్ తదితరులు హాజరయ్యారు.



మహా పత్రిక
WWW.MAHAADAILY.COM | జిల్లా వార్తలు | DISTRICT NEWS | మంగళవారం, హైదరాబాద్ | 04-02-2025
ANN తెలుగు

## వరంగల్ నగరంలో వసంత పంచమి వేడుకలు



**వరంగల్, మహా:** వరంగల్ నగరంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆకారపు వారి శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయం 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో శ్రీ కైలాసగిరి వ్రతాన్ని ఆచరించి సౌభాగ్యం కోసం పసుపు కుంకుమలతో 30 మంది మహిళలతో వ్రతం చేసుకొని ఒక్కొక్కరు 108 పసుపు బోట్లతో పాటు పండ్లు సెనగలు, గాజులు తమలపాకులు వక్క పలుకులను సుమారు 600 మంది ముత్తైదువులకు ఇచ్చి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం కైలాసగిరి అమ్మవారిని దర్శించుకొని వారి భర్తలకు పాద పూజ చేసుకొని మౌనవ్రతం వీడి గిరి మాత భజనలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గందె వింధ్యరాణి ఆకారపు స్వాతి, ముద్దారపు సుభాషిని, ఆకారపు సరిత, చైతన్య, పోకల జ్యోతి, కాసం ధనలక్ష్మి, ఉష, హారిక, సోమజ్యోతి, విధ్య, కాసం వాసంత, కాసం చిత్ర, పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి ఆలయాన్ని సందర్శించిన
### వికాస్ రాజ్, ఐఏఎస్ స్పెషల్ చీఫ్



**వరంగల్, మహా:** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని సోమవారం వికాస్ రాజ్, IAS స్పెషల్ చీఫ్ సెక్రటరీ,ఆర్ అండ్ బి సందర్శించారు. ఆయన వెంట వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, ఆర్ అండ్ బి.. సి ఈ, తోపాటు ఎస్ ఈ తదితరులు ఉన్నారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ ఈవో శేషు భారతి, ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజల అనంతరం ప్రముఖులకు అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి శ్రీ వల్లినాయగం, అసిస్టెంట్ స్థపతి గణేష్ దేవస్థానానికి విచ్చేసి దేవస్థానము నాలుగు వైపులా నిర్మించనున్న రాజగోపురాల ప్లాన్లు ఎస్టిమేట్లు పరిశీలించి కొలతలు తీసుకోవడం జరిగింది.

# తెలంగాణ కుల గణన సర్వేలో తప్పుడు లెక్కలు

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్


**ములుగు, మహా :** తెలంగాణ ప్రభుత్వం ఆదివారం ప్రకటించిన కులగణన సర్వేలో గందరగోళం నెలకొందని, తప్పుడు లెక్కలతో బీసీ జనాభా తగ్గించి చూపడంపై తక్షణమే సమగ్ర సమీక్ష జరపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో సామాజిక సర్వే ప్రకారం బీసీల జనాభా 52శాతంగా ఉందని, ప్రస్తుత కులగణనలో బీసీల జనాభా 46.25%గా చూపించడమేంటన్నారు. ఓసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లింల జనాభా పెరుగుతుంటే బీసీల జనాభా శాతం మాత్రం తగ్గినట్టు చూపిచడంలో ఆంతర్యమేంటన్నారు. 2011 తెలంగాణ లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్ర జనాభా 3.7కోట్లుగా ఉంటే, ప్రస్తుత సర్వేలో 3.54కోట్ల మందిగా లెక్కించారన్నారు. కావాలని తప్పుడు లెక్కలు చూపించి బీసీ జనాభాను కోటి64 లక్షలకు తగ్గించి చూపించారని, విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసుల లెక్కలు తీయలేదని అన్నారు. ఈ సర్వే ఫలితాలను తక్షణమే సమీక్షించి, పూర్తి పారదర్శకతతో నిజమైన గణాంకాలను వెల్లడించాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్త బీసీ ఉద్యమం తప్పదన్నారు.



**● ఎమ్మెల్సీ మల్లన్న బీసీ ఉద్యమంలో సంచారజాతులను పట్టించులేదు..?:సంచార జాతుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్**


హలో బీసీ.. ఛలో వరంగల్.. అనే నినాదంతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదివారం వరంగల్ లో నిర్వహించిన సభలో అగ్రవర్ణాల బీసీలు మాత్రమే పెత్తనం చెలాయించారని, సంచార జాతులను పట్టించుకోలేదని సంచార జాతుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాణాలరాజ్ కుమార్ ప్రకటనలో విమర్శించారు. బీసీ కులాల్లో సంచార జాతులు కూడా ఉన్నాయని, తమ గురించి మాట్లాడే వ్యక్తులను గుర్తించకపోవడం దారు ణమన్నారు. ఊరూరు తిరుగుతూ సంచార జీవనం గడిపే తమ కులాలు సైతం బీసీలుగానే కొనసాగుతున్నారని, బీసీలలో తమను సైతం ఒకరిగా గుర్తించి తమ ఉన్నతి కోసం పోరాడాలన్నారు. బీసీల గురించి మాట్లాడే వారు సంజార జాతుల గురించి కూడా సభల్లో మాట్లాడాలని, నామినేటెడ్ పోస్టుల్లో సైతం తమకు ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. బీసీల్లో సంచార జాతులకు సైతం పర్సంటేజీ కల్పించాలని డిమాండ్ చేశారు.

## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం నాటి విద్యార్థులు



**యాచారం, మహా:** అకాల మరణం పొందిన, స్నేహితురాళ్ళ కుటుంబానికి అండగా మేమున్నామంటూ నాటి విద్యార్థులు నేటి స్నేహితులు, జంగమ్మ, సునీత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. తోటి స్నేహితురాల భర్త మరణించడంతో కుటుంబం పెద్దను కోల్పోయి, పుట్టెడు దుఃఖంలో ఉన్న వాళ్ళని చూసి ఓదార్చి, ధైర్యం చెప్పిన మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 2008 2009 సంవత్సరానికి చెందిన విద్యార్థులు. ఎలాగైనా తమ స్నేహితురాలకు సహాయ పడాలనే ఉద్దేశంతో రెండు కుటుంబాలకు చరో 20 వేల రూపాయలు, సోమవారం కుటుంబ సభ్యులను కలిసి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ తమ మిత్రురాలి కుటుంబానికి ఎల్లవేళలా తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ కుటుంబానికి అండగా నిలిచిన, మా చిన్ననాటి స్నేహితులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో 20082009 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొడుకుతో పెళ్లి కోసం మతం మార్చుకున్న హీరోయిన్..
### పదహారేళ్ల తర్వాత బయటపడిన నిజం..!



ఆయేషా టాకియా.. ప్రముఖ బాలీవుడ్ నటిగా గుర్తింపు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ, తన కెరీర్లో కేవలం కొన్ని చిత్రాలలో నటించినప్పటికీ పెద్దగా గుర్తింపును సొంతం చేసుకోలేదు. ఇక ఆయేషా టాకియా తన కెరియర్ లో ఉచ్చ స్థితిలో ఉన్నప్పుడు సినిమాకి వీడ్కోలు పలికి, రాజకీయ కుటుంబానికి కోడలు కావాలని నిర్ణయించుకుంది. అందులో భాగంగానే ప్రముఖ వ్యాపారవేత్త ఫర్హాన్ అజ్మీని వివాహం చేసుకుంది. ఆయేషా టాకియా నటించిన చిత్రాల విషయానికి వస్తే.. టార్జాన్ ది వండర్ కార్, వాంటెడ్, దోర్ వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈమె ఎప్పుడూ కూడా సినిమాల కంటే వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తల్లోనే ఎక్కువగా నిలిచేది. ఇక పెళ్లైనప్పుడు ఈమె వయసు కేవలం 23 ఏళ్లు మాత్రమే. అతి చిన్న వయసులోనే ఎమ్మెల్యే కొడుకును వివాహం చేసుకోవడానికి ఏకంగా మతాన్ని కూడా మార్చుకొని ఫర్హాన్ అజ్మీని వివాహం చేసుకుంది. ఇక పెళ్లికి ముందు వీరిద్దరూ మూడేళ్లపాటు డేటింగ్ లో కూడా ఉన్నారు.

# 60 గజాల ఇంటి స్థలాన్ని వెంటనే ఇవ్వాలి

**■ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సిపిఎం ..ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి పత్రం**
**సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**



**ఇబ్రహీంపట్నం, మహా:** రామోజీ ఫిలిం సిటీలో ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2007 సంవత్సరంలో రామోజీ ఫిలిం సిటీ లో 675 మంది పేదలకు ఇచ్చిన 60 గజాల ఇంటి స్థలాన్ని వెంటనే ఇవ్వాలని సోమవారం సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రజావాణిలో ఇంటి స్థలాల పట్టాలు ఉన్న లబ్ధిదారులతో కలిసి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ 2007 సంవత్సరంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలం లేని పేదలందరికీ ఇంటి స్థలం ఇవ్వాలని పోరాటం చేసిన ఫలితంగా 2007 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, ఇబ్రహీంపట్నం మండలం నాగన్ పల్లి గ్రామంలో సర్వేనెంబర్ 189లో 12ఎకరాలు, 203లో 8ఎకరాల 4గుంటల భూమిని నాగన్ పల్లి, పోల్కంపల్లి, రాయపోల్, ముకునూర్ గ్రామాలకు చెందిన 675 మంది పేదలకు 60 గజాల చొప్పున ఇంటి స్థలం పట్టాలు ఇచ్చారు. దీనికి లేఅవుట్ నక్ష ఇచ్చి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇస్తామని నమ్మించి కొంతమంది లబ్ధిదారుల నుంచి ఇంటి పట్టాలను కూడా తీసుకున్నారు. గత 17 సంవత్సరాలుగా సిపిఎం ఆధ్వర్యంలో ఈ ఇంటి స్థలాలు ఇవ్వాలని నిరంతరం పోరాటం చేస్తున్నామని అందులో భాగంగానే 2022 నవంబర్ లో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున లబ్ధిదారులతో కలిసి ధర్నా చేసిన సందర్భంగా రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం సర్వే నెంబర్ 189, 203లో ఇంటి స్థలాల కోసం కేటాయించిన భూమిని తమకు కేటాయిస్తే వేరే సర్వే నెంబర్లలో ఇంటి స్థలాల కోసం అవసరమైన 25 ఎకరాల అసైన్డ్ భూమిని రైతుల నుంచి కొనుగోలు చేయడానికి అవసరమైన నష్టపరిహారాన్ని చెల్లిస్తామని రామోజీ వారు అప్పుడున్న కలెక్టర్ దరఖాస్తు చేసుకున్నారు. రామోజీ యాజమాన్యం, ప్రభుత్వ అధికారులు వెంటనే లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కానీ నేటి వరకు అటువంటి ప్రయత్నాలు ఏవి జరగడం లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే లబ్ధిదారులకు కేటాయించిన సర్వే నెంబర్లలోనే ఇంటి స్థలాలు ఇవ్వాలని అన్నారు. నిరుపేదలైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వమే ఐదు లక్షల రూపాయల నిధులను ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సామెల్, కే జగన్, మండల కార్యదర్శి సిహెచ్ బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ జంగయ్య, పి జగన్, మండల కమిటీ సభ్యులు సిహెచ్ నరసింహా, ఏం ఆనంద్, ఏ నరసింహ, రాయపోల్ మాజీ ఎంపిటిసి నీరుడు బిక్షపతి, సిపిఎం నాయకులు గూడెం అశోక్, కరుణాకర్ రెడ్డి, అర్చన రాములు, సిహెచ్ యాదయ్య, పి.దనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వినతులు స్వీకరించి.. భరోసాను కల్పించి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, మహా:** ప్రజావాణి లో స్వీకరించిన వినతులకు ప్రాధాన్యం ఇచ్చి.. వాటిని సత్వరమే పరిష్కరించాలనిజిల్లాకలెక్టర్డాక్టర్సత్యశారదఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణిలు, డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి లతో కలసి ప్రజల నుండి పాలన్ సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం దరఖాస్తులు (103) రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసి ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా భూ సంబంధిత సమస్యలపై 34, కలెక్టరేట్ 16,డిఆర్డిఓ 4, జిడబ్ల్యూఎంసి 7, పోలీసు శాఖ7, ధరఖాస్తులు, వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పైన దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించలేని దరఖాస్తులను ఆయా దరకాస్తుదారునికి స్పష్టం గా తెలియపరచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సీఎం ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దళారీ వ్యవస్థను రూపుమాపుతాం

- రైతు బజార్లలో రైతులకు అధిక ప్రాధాన్యత
- రైతులకు వినియోగదారులకు నష్టం కలగనివ్వం
- గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక



**మధుసూదన్ రెడ్డి వెల్లడి**

**అబ్దుల్లాపూర్మెట్, మహా:** రైతు బజార్లలో దళారీ వ్యవస్థను రూపుమాపుతామని గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. పాలకవర్గ సభ్యులు, అధికారులతో కలిసి కొత్తపేట రైతు బజార్ ను సందర్శించారు. రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు బజార్లలో దళారీ వ్యవస్థకు ప్రమేయం లేదని.. స్టాల్స్ ఉన్న రైతులు పండించిన పంటను నేరుగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సూచించిన ధరలకు వినియోగదారులకు అమ్ముకోవచ్చన్నారు.ఈ సందర్భంగా చిలుక మధుసూదన్రెడ్డి మాట్లాడుతూ... రైతు బజార్లలో దళారీ వ్యవస్థను రూపుమాపుతామన్నారు. కొత్తపేట రైతు బజార్ లో రైతులకు నష్టం కలిగేలా సాయంత్రం వేళల్లో కొంత మంది దళారులు అమ్ముతున్న విషయాన్నిరైతులు తమ దృష్టికి తెచ్చరని తెలిపారు. అట్టి దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. మార్కెట్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసే బాధ్యత అధికారులదేన్నారు. రైతులకు మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత మనదే అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీహెచ్ భాస్కరాచారి, డైరెక్టర్లు బండి మధుసూదన్ రావు, పన్యాల జైపాల్ రెడ్డి, మెగావత్ గణేష్నాయక్, రఘుపతి రెడ్డి, అంజయ్య.. మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్. శ్రీనివాస్, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ స్రవంతి, సూపర్ వైజర్లు, ఇతర సిబ్బంది తదితరులున్నారు.

# కలయిక లేకుండానే సంతానం

### పిల్లలను కనాలంటే ఇకపై మహిళలు అవసరం లేదు



సృష్టి ధర్మానికే చైనా శాస్త్రవేత్తలు కొత్త నిర్వచనం చెబుతున్నారు. పునః సృష్టికి కొత్త విధానం తీసుకొచ్చారు. సాధారణంగా జంతుజీవ రాశుల్లో కలయికతోనే ఇతర జీవి జన్మించడం అనేది ఉంటుంది. ఇకపై కలయిక లేకుండానే పునరుత్పత్తి సాధ్యమవుతుంది. ఆ విధంగా కొత్త పరిశోధన చేపట్టి విజయవంతంగా కలయిక లేకుండానే ఓ జీవికి జన్మనిచ్చారు చైనా శాస్త్రవేత్తలు. మానవుడి పరిశోధనల్లో ఇదే అత్యున్నత పరిశోధనగా పరిగణిస్తున్నారు. ఆ పరిశోధన ఏమిటి? భవిష్యత్తులో మానవులు కూడా ఆ విధంగా జన్మిస్తారా? అనే ఆలోచనలు రేకెత్తుతున్నాయి. ఆ పరిశోధన వివరాలు ఇలా ఉన్నాయి. చైనా శాస్త్రవేత్తలు ఒక కొత్త పరిశోధనను నిర్వహించారు. ఇది ఆడవారి ద్వారా కాకుండా మగ ద్వారా మాత్రమే పునరుత్పత్తి కలుగుతుంది. మగజీవినే జన్మనిస్తుందని చైనాలో చేసిన ఓ పరిశోధన నివేదిక తెలిపింది. ఈ పరిశోధనలో మహిళ అవసరం లేకుండానే పురుషుడు మాత్రమే పునరుత్పత్తి చేయగలడు. జంతువు సంతానం సృష్టించడానికి ఆడ లేకుండా రెండు మగ ఎలుకల డీఎన్ఏను ఉపయోగించగలడు. సాంకేతికతను వినియోగించి వాళ్లు ఆడ జంతువు లేకుండా మగ జంతువుతోనే సంతానం కలిగించాడు. సాంకేతికత ద్వారా ఆడ డీఎన్ఏ సహాయం లేకుండా కేవలం రెండు మగ ఎలుకల డీఎన్ఏతో ఒక ఎలుకను సృష్టించవచ్చు. జన్యుశాస్త్రంలో చైనా శాస్త్రవేత్తలు గొప్ప గొప్ప విజయాలు సాధిస్తున్నారు. రెండు మగ ఎలుకల సహాయంతో ఒక ఎలుకకు జన్మనిచ్చారు. మగ జీవి ద్వారా కలిగిన ఎలుకలు యుక్తవయస్సు వరకు జీవించి ఉంటాయని ఈ నివేదిక వెల్లడిస్తోంది. జనవరి 8వ తేదీన చైనాలో ఓ అధ్యయనం ప్రచురితమైంది . చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ నేతృత్వంలోని బృందం ఈ పరిశోధన చేసింది. పునరుత్పత్తికి డీఎన్ఏ ఎలా ఉపయోగపడుతుందని పరిశోధన చేశారు. అనేక పరిశోధనలు.. ప్రయోగాలు చేసి చివరకు విజయవంతమయ్యారు. డీఎన్ఏ పునరుత్పత్తికి ఎలా ఉపయోగపడుతుందనే ఆలోచనతో ఈ పరిశోధన చేశారు. డీఎన్ఏ సరిగ్గా పనిచేస్తే పునరుత్పత్తికి కారణమవుతుందని పరిశోధించారు . ఇంతకుముందు జపాన్ శాస్త్రవేత్తలు మగ ఎలుకల చర్మాన్ని ఉపయోగించి గుడ్లు, స్పెర్మ్లతో ఫలదీకరణం చేసి మగ డీఎన్ఏతో ఎలుకలను సృష్టించడం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పుడు చైనా శాస్త్రవేత్తలు నిర్వహించిన పరిశోధన ప్రకారం డీఎన్ఏ ద్వారా రెండు మగ ఎలుకలను సృష్టించారని సమాచారం. అయితే చైనాలో చేసిన ఈ పరిశోధనపై ఎలాంటి అధికారిక ఆధారం లేదు. కానీ ఈ పరిశోధన జరిగిందనే వార్త వైద్యరంగంలో చర్చనీయాంశమైంది. చైనా జరిగే ప్రపంచానికి చాలా కష్టం. ఈ క్రమంలోనే ఈ పరిశోధనపై అధికారికంగా చెప్పడానికి ఎలాంటి ఆధారం లేదు.

# పకడ్బందీగా నులిపురుగుల నివారణ మాత్రలు

- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి
- నులిపురుగుల నివారణ పోస్టర్ రిలీజ్
- ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ







**ఇబ్రహీంపట్నం, మహా:** పకడ్బందీగా నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయాలి కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులకు తెలిపారు. ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికి ఈ నెల 10న తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు. ఈ మేరకు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో అల్బెన్డజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కరపత్రాలు, గోడప్రతులను కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నులి పురుగుల వల్ల పిల్లలలో ఎదుగుదల లోపించడం, మందబుద్ధి, రక్తహీనత, చదువుపై ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలకు వారు లోనవుతారని అన్నారు. దీనిని నివారించేందుకు ప్రభుత్వం ప్రతియేటా రెండు పర్యాయాలు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 10వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని వసతి గృహాలు, విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, కిశోర బాలబాలికల సంఖ్యకు అనుగుణంగా ప్రతి ఒక్కరికి అల్బెన్డజోల్ మాత్రలు పంపిణీ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన 8 లక్షల 60 వేల 696 మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయించేలా అవగాహన కలిగించాలని, గ్రామాలలో టామ్ టామ్ ద్వారా తెలియ చెప్పాలని, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. అన్ని పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, అంగన్వాడీ కేంద్రాలలో వంద శాతం పిల్లలకు టాబ్లెట్స్ వేసేలా కార్యాచరణ ఉండాలని, ఆరోజు పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నులి పురుగులను నివారించి ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు ప్రతి సంవత్సరం రెండు విడతలుగా ఫిబ్రవరి, ఆగష్టు మాసాలలో నివారణ దినోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని, అన్నం తిన్న తరువాత ఒకటి నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం టాబ్లెట్ పొడి చేసి, 2 నుండి 3 సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ పొడి చేసి 3 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర నమిలి మింగే విధంగా వేయాలని సూచించారు. పిల్లలకు మాత్ర వేయగానే తాగేందుకు తగిన త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అన్ని జాగ్రత్తలు తీసుకొని వంద శాతం ఆల్బెండజోల్ మాత్రలు వేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నూటికి నూరు శాతం విజయవంతమయ్యేలా వైద్య, విద్యాశాఖతోపాటు ఐసీడీఎస్, సంక్షేమ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సంగీత, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వేంకటేశ్వర రావు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.25 వేలలోపు స్మార్ట్‌ఫోన్ కొనాలా?

## ఈ ఫీచర్ లోడెడ్ శాంసంగ్ ఫోన్ బెస్ట్!

ఇండియన్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో రూ. 25వేల ధరలోపు చాలా ఆప్షన్స్ ఉన్నాయి. వీటిల్లో ఏది ఎంచుకోవాలి? అని సందేహాలు ఉంటూ ఉంటాయి. మరి మీరు కొత్త స్మార్ట్‌ఫోన్ కొనాలని ప్లాన్ చేస్తున్నారా? రూ. 25వేల బడ్జెట్‌లోపు ఫోన్ చూస్తున్నారా? అయితే మీరు శాంసంగ్ గెలాక్సీ ఎం35 గురించి తెలుసుకోవాల్సిందే

**శాంసంగ్ గెలాక్సీ ఎం35 5జీ- ఫీచర్లు..**

శాంసంగ్ గెలాక్సీ ఎం35 5జీలో 6.6 ఇంచ్ ఎఫ్‌హెచ్ డీ+ సూపర్ అమోఎల్‌ఈడీ ఇన్ఫినిటీఓ డిస్‌ప్లే, 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్ ఉన్నాయి. ఇది 1,000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌ని అందిస్తుంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ విక్టస్ + ప్రొటెక్షన్ ఈ స్మార్ట్‌ఫోన్ సొంతం. శాంసంగ్ ఎక్సినోస్ 1380 ప్రాసెసర్, మాలిజీ68 ఎంపీ5 జీపీయూతో ఈ ఫోన్ పనిచేస్తుంది. 8 జీబీ వరకు ర్యామ్, 256జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ కాన్ఫిగరేషన్లను యూజర్లు ఎంచుకోవచ్చు. శాంసంగ్ ఎం35 5జీ ఆండ్రాయిడ్ 14 ఆధారిత వన్ యూఐ 6.1 డిస్‌ప్లేతో పనిచేస్తుంది. 25వాట్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్ చేసే 6,000 ఎంఏహెచ్ బ్యాటరీని ఇందులో అందించారు. కనెక్టివిటీ కోసం శాంసంగ్ గెలాక్సీ ఎం35 5జీలో 5జీ ఎస్ఏ/ఎన్ఎస్ఏ, డ్యూయెల్ 4జీ వీవోఎల్టీఈ, వైఫై 6 (802.11), బ్లూటూత్ 5.3, జీపీఎస్, గ్లోనాస్, బీడౌ, గెలీలియో, యూఎస్బీ టైప్‌సీ వంటివి ఉన్నాయి. 50 మెగాపిక్సెల్ ప్రైమరీ కెమెరా, 8 మెగాపిక్సెల్ అల్ట్రా వైడ్ సెన్సార్, 2 మెగాపిక్సెల్ మాక్రో కెమెరా విత్ ఎల్ఈడీ ఫ్లాష్ ఉన్నాయి. సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం ముందువైపు 13 మెగాపిక్సెల్ కెమెరాను శాంసంగ్ ఇచ్చింది.

**శాంసంగ్ గెలాక్సీ ఎం35 5జీ- ధర..**

అమెజాన్‌లో శాంసంగ్ గెలాక్సీ ఎం35 5జీ ధరలు..
6జీబీ ర్యామ్ + 128 జీబీ స్టోరేజ్ రూ. 16,999
8జీబీ ర్యామ్ + 128 జీబీ స్టోరేజ్ రూ. 18,499
8జీబీ ర్యామ్ + 256జీబీ స్టోరేజ్ రూ. 21,499

వీటిపై అమెజాన్‌లో ఆఫర్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. వాటిని ఉపయోగించుకుంటే, శాంసంగ్ గెలాక్సీ ఎం35 5జీ ధర మరింత తగ్గుతుంది. ఇంకో విషయం! హెచ్‌టీ తెలుగు ఇప్పుడు వాట్సాప్ ఛానెల్‌లో అందుబాటులో ఉంది. టెక్ ప్రపంచం గురించి లేటెస్ట్ అప్డేట్స్ తెలుసుకునేందుకు హెచ్‌టీ తెలుగు వాట్సాప్ ఛానెల్‌ని ఫాలో అవ్వండి.



# భారతీయుల్లో ఈ ఎస్‌యూవీకి సూపర్ డిమాండ్- వెయిటింగ్ పీరియడ్ ఎంతో తెలుసా?

**స్కోడా ఆటో ఇండియా దేశవ్యాప్తంగా కొత్త కైలాక్ సబ్ కాంపాక్ట్ ఎస్‌యూవీ డెలివరీలను ప్రారంభించింది. ఈ సబ్-కాంపాక్ట్ ఎస్‌యూవీ బ్రాండ్‌కి చెందిన అత్యంత సరసమైన వెహికిల్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఫలితంగా, ఈ మోడల్‌పై కస్టమర్స్‌లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. ఈ ఎస్‌యూవీకి వచ్చిన డిమాండ్‌తో స్కోడా ఆటో బుకింగ్స్‌ని తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చిందంటే, ఈ కారు క్రేజ్‌ని మనం అర్థం చేసుకోవచ్చు. 2024 డిసెంబర్‌లో ఆర్డర్ బుక్స్ తెరిచిన మొదటి 10 రోజుల్లోనే ఈ కైలాక్‌కి 10,000 బుకింగ్స్ వచ్చాయని కంపెనీ గతంలో ప్రకటించింది. ఈ నేపథ్యంలో స్కోడా కైలాక్ ఎస్‌యూవీ వెయిటింగ్ పీరియడ్‌తో పాటు ఇతర వివరాలను ఇక్క తెలుసుకోండి..**



**స్కోడా కైలాక్ వెయిటింగ్ పీరియడ్..**

వేరియంట్‌ను బట్టి స్కోడా కైలాక్ వేయిటింగ్ పీరియడ్ సగటున 6 నుంచి 8 వారాల మధ్యలో ఉందని డీలర్లు చెబుతున్నారు. మొదటి బ్యాచ్‌లో కైలాక్ కోసం 33,000 బుకింగ్‌లను అందుకున్న కంపెనీ ఈ ఏడాది మే నాటికి వాటిని డెలివరీ చేయాలని ప్లాన్ చేసింది. అంతేకాదు, బేస్ వేరియంట్ బుకింగ్స్ మళ్లీ ప్రారంభమయ్యాయి. మీరు స్కోడా కైలాక్‌ని బుక్ చేద్దాం అనుకుంటుంటే.. హైదరాబాద్‌లో ఈ ఎస్‌యూవీ ఆన్‌రోడ్ ప్రైజ్ వివరాలను తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.

**స్కోడా కైలాక్ ధర..**

ఈ స్కోడా కైలాక్ ఎస్‌యూవీ రూ .7.89 లక్షల ప్రారంభ ధరతో వస్తోంది. దీని టాప్ ఎండ్ వేరియంట్ రూ .14.40 లక్షల (ఎక్స్‌షోరూమ్) వరకు ఉంటుంది. సబ్ కాంపాక్ట్ ఎస్‌యూవీ స్కోడా కుషాక్‌తో భాగస్వామ్యం చేసినన ఎంక్యూబీ ఎ0 ఐఎన్ ప్లాట్‌ఫామ్‌పై ఈ మోడల్ ఆధారపడి ఉంటుంది. అయితే కైలాక్ పొడవైన, వెడల్పాటి బాడీతో ప్రయోజనం పొందుతుంది. మొత్తం పొడవును నాలుగు మీటర్ల కంటే తక్కువగా ఉంచడానికి వీల్‌బేస్ 85ఎంఎంకి కుదించడం జరిగింది. మొత్తం డ్రైవింగ్ డైనమిక్స్‌లో పెద్దగా రాజీపడకుండా ఫ్యామిలీ ఎస్‌యూవీ తన సామర్థ్యాన్ని పెంచుకునేలా కొత్త కైలాక్‌ను రూపొందించారు.

**స్కోడా కైలాక్ స్పెసిఫికేషన్లు..**

స్కోడా కైలాక్‌లో 1.0లీటర్ టర్బోచార్జ్‌డ్ పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. ఇది 113బీహెచ్‌పీ పవర్, 178ఎన్ఎమ్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. 8 ఇంచ్ డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లేతో కూడిన 10.1 ఇంచ్ టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టెమ్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, ఎలక్ట్రికల్లీ అడ్జస్టెబుల్ అండ్ వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, వైర్‌లెస్ ఛార్జింగ్, టీపీఎంఎస్, ఎలక్ట్రిక్ సన్‌రూఫ్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఈ ఎస్‌యూవీ ఇటీవల భారత్ ఎన్‌సీఏపీ క్రాష్ టెస్ట్‌లో ఫైవ్ స్టార్ సేఫ్టీ రేటింగ్‌ని సాధించింది.

**దేశీయ స్టాక్ మార్కెట్‌లపై 'ట్రంప్' పిడుగు పడింది! అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వివిధ దేశాలపై టారీఫ్‌లు విధిస్తుండటంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అనిశ్చితి నెలకొంది. ఫలితంగా అంతర్జాతీయ స్టాక్ మార్కెట్‌లతో పాటు దేశీయ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ సోమవారం ట్రేడింగ్ సెషన్‌లో క్రాష్ అయ్యాయి. రూపాయి సైతం ఆల్-టైమ్ లోకి పడిపోయింది. ఈ నేపథ్యంలో స్టాక్ మార్కెట్ పతనానికి కారణాలను ఇక్కడ తెలుసుకోండి..**

# ట్రంప్ చేసిన ఆ ఒక్క పనితో స్టాక్ మార్కెట్‌లు క్రాష్!

శనివారం ట్రేడింగ్ సెషన్‌లో 77,506 వద్ద క్లోజ్ అయిన సెన్సెక్స్.. సోమవారం ట్రేడింగ్ సెషన్‌లో 77,064 వద్ద ఓపెన్ అయ్యింది. అనంతరం 76,756 వద్ద ఇంట్రాడే లో ని హిట్ చేసి ఉదయం 11 గంటల సమయంలో దాదాపు 500 పాయింట్ల నష్టంతో 77,007 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక నిఫ్టీ50.. శనివారం 23,482 వద్ద క్లోజ్ అయ్యి, సోమవారం 23,319 వద్ద ఓపెన్ అయ్యింది. 23,222 వద్ద ఇంట్రాడే లో ని నమోదు చేసి, ఉదయం 11 గంటల సమయంలో 181 పాయింట్ల నష్టంతో 23,301 వద్ద ట్రేడ్ అవుతోంది.

**1. ట్రంప్ పేల్చిన టారీఫ్ బాంబు..!**

బలహీన అంతర్జాతీయ సంకేతాలపై భారత స్టాక్ మార్కెట్ స్పందించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. కెనడా, మెక్సికో, చైనాలపై సుంకాలు ప్రకటించడంతో ప్రపంచ ఆర్థిక వృద్ధిపై ప్రభావం చూపే విస్తృత వాణిజ్య యుద్ధం గురించి ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఫలితంగా ప్రధాన ఆసియా మార్కెట్లు సోమవారం పతనమయ్యాయి. జపాన్‌కు చెందిన నిక్కీ, కొరియాకు చెందిన కోస్పీ 3 శాతం చొప్పున నష్టపోయాయి. "మెక్సికో, కెనడాలపై విధించిన 25 శాతం సుంకాలు విధించడం.. ఇమ్మిగ్రేషన్, అక్రమ వ్యాపారం వంటి సమస్యలకు శిక్ష అని అర్థం చేసుకోవడం ముఖ్యం. ట్రంప్ మళ్లీ ఇతర దేశాలపైనా సుంకాలను ప్రయోగించే అవకాశం ఉంది. 10 శాతం సుంకాల విషయంలో చైనా ప్రతిస్పందన మరింత బాధ్యతాయుతంగా ఉంది. మెక్సికో, కెనడా మాదిరిగా ప్రస్తుతానికి వారు సుంకాల పెంపు విధానం అనుసరించలేదు. బదులుగా, వారు అమెరికా చర్యకు వ్యతిరేకంగా డబ్ల్యూటీఓను ఆశ్రయిస్తున్నారు," అని విజయకుమార్ అన్నారు.

## రికార్డు కనిష్ఠానికి రూపాయి..

**2. రికార్డు కనిష్ఠానికి చేరిన రూపాయి..**

అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ సోమవారం రికార్డు స్థాయి కనిష్ఠం (రూ. 87) వద్ద ప్రారంభమైంది. కెనడా, మెక్సికో, చైనాలపై ట్రంప్ భారీ సుంకాలు విధించడంతో డాలర్ బలపడింది. డాలర్ ఇండెక్స్ 109.6కు పెరగడం ఎఫ్ఐఐలు (విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు) మరింత అమ్మకాలను ప్రేరేపిస్తుందని, ఇది మార్కెట్‌ని ఒత్తిడికి గురి చేస్తుందని విజయకుమార్ అన్నారు.



# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# భారీ భద్రత మధ్య మహా కుంభమేళాలో మూడొవ అమృత స్నానం..

ఉత్తర్ ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళా 2025లో భాగంగా సోమవారం తెల్లవారుజామున అఖాడాలు మూడొవ 'అమృత్ స్నాన్'ని ప్రారంభించారు. గత శుభ స్నానం రోజున ఘోరమైన తొక్కిసలాట జరిగి కనీసం 30 మంది మరణించిన కొన్ని రోజుల తరువాత జరుగుతున్న ఈ మూడోవ అమృత స్నానానికి.. యూపీ అధికారులు అత్యంత కట్టుదిట్ట భద్రతను ఏర్పాటు చేశారు.

**మహా కుంభమేళాలో మూడొవ అమృత స్నానం..**

ప్రమాద రహిత కార్యక్రమం నిర్వహించేందుకు అఖాడాలతో చర్చలు జరిపి కుంభమేళా నిర్వాహకులు.. పవిత్ర వసంత పంచమి రోజున చేపట్టే అమృత స్నానాల షెడ్యూల్‌ను నిర్ణయించారు. ప్రతి అఖాడాకు పవిత్ర జలాల వద్ద 40 నిమిషాల సమయాన్ని కేటాయించారు. మొదటి ఊరేగింపుతో వెళ్లే వారు వారి పనులు ముగించుకుని ఉదయం 8.30 గంటలకు వారి శిబిరాలకు తిరిగి వెళ్లే విధంగా ప్లాన్ చేశారు. ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళా నగర్‌లోని సంగం వద్ద పోలీసులు గట్టి నిఘా ఉంచిన నేపథ్యంలో మహానిర్వాణి, అటల్ అఖాడాలు ఉదయం 4 గంటలకే స్నానఘట్టాలకు బయలుదేరారు. సాధువులు ఊరేగింపుగా వెళ్లి పవిత్ర స్నానాలు ఆచరించి సోమవారం మధ్యాహ్నం 3 గంటల 55 నిమిషాలలోపు తిరిగి వెళ్లిపోవాలని అధికారులు సూచించారు. వారు వెళ్లిన తర్వాత సాధారణ ప్రజలకు పవిత్ర స్నానాలు చేసే అవకాశాన్ని కల్పిస్తారు. మహా కుంభమేళా 2025 మూడొవ 'అమృత స్నానం' కోసం 'మహామండలేశ్వర్లు' లేదా వివిధ అఖాడాల అధిపతులు ఊరేగింపులకు నాయకత్వం వహిస్తున్న దృశ్యాలు కనిపించాయి. తెల్లవారే సమయానికి వివిధ అఖాడాల నుంచి బూడిద పూసిన నాగసాధువులు త్రివేణి సంగమం వైపు తమ ఉత్సవ ప్రయాణాన్ని ప్రారంభించారు.



**వసంత పంచమి అమృత స్నాన్నాల షెడ్యూల్..**

'మౌని అమావాస్య' రోజున గతంలో జరిగిన 'అమృత స్నానం' సందర్భంగా సంగం వద్ద జరిగిన తొక్కిసలాటలో కనీసం 30 మంది మరణించగా, 60 మంది గాయపడిన నేపథ్యంలో వసంత్ పంచమి పవిత్ర స్నానానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఎక్కువగా ఉందని పలువురు నమ్ముతున్న సంగం వద్దే గతంలో తొక్కిసలాట జరిగింది. అయితే అలాంటిదేమీ లేదని, ఎక్కడైనా పవిత్ర స్నానాలు చేయవచ్చని భక్తులకు సాధువులు, యూపీ అధికారులు అభ్యర్థిస్తున్నారు. సోమవారం తెల్లవారుజామున 4 గంటల సమయానికి 16.58 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని, జనవరి 13 నుంచి స్నానమాచరించిన వారి సంఖ్య 34.97 కోట్లకు చేరుకుందని సమాచార సంచాలకుడు శిశిర్ తెలిపారు. వీరిలో 10 లక్షల మంది కల్పవాసీలు, 6.58 లక్షల మంది యాత్రికులు ఉన్నారని వివరించారు. ఇప్పటివరకు 33 కోట్ల మంది భక్తులు మహా కుంభమేళాలో స్నానమాచరించారని, సోమవారం ఒక్కరోజే సుమారు ఐదు కోట్ల మంది యాత్రికులు వస్తారని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తోంది. మౌని అమావాస్య తర్వాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భద్రత, క్రౌడ్ మేనేజ్‌మెంట్ చర్యలను కట్టుదిట్టం చేసింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ శనివారం స్వయంగా ఏర్పాట్లను పరిశీలించడంతో సోమవారం 'జీరో ఎర్రర్' అమృత్ స్నాన్ కోసం అదనపు సిబ్బంది, వైద్య సిబ్బంది, వనరులను మోహరించారు.

# రూ.10 లక్షలకు భర్త కిడ్నీ అమ్మేసి..

## ప్రియుడితో వెళ్లిపోయిన భార్య



పశ్చిమబెంగాల్‌లో ఓ మహిళ తన భర్తను కిడ్నీ అమ్మాలని పట్టుబట్టింది. రూ.10 లక్షలకు బేరం కుదిరేలా చేసింది. ఆర్థిక ఇబ్బందులతో విసిగిపోయిన భర్త చివరకు ఆమె మాటలతో తన కిడ్నీని అమ్మేందుకు అంగీకరించాడు. అయితే కిడ్నీ అమ్మి వచ్చిన డబ్బుతో భార్య ప్రియుడితో కలిసి పారిపోయింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే..

పశ్చిమ బెంగాల్లో అరుదైన కేసు వెలుగుచూసింది. హౌరా జిల్లా సంక్రైల్‌కు చెందిన ఓ మహిళ తన భర్త దగ్గర నుంచి డబ్బులు తీసుకుని ప్రియుడితో కలిసి వెళ్లిపోవాలని ప్లాన్ చేసింది. అయితే భర్త ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. దీనితో పక్కా ప్రణాళిక వేసింది. కిడ్నీని రూ.10 లక్షలకు విక్రయించాలని భర్తపై ఒత్తిడి తెచ్చింది.

కుమార్తె చదువు, వివాహం కోసం డబ్బును ఇప్పటి నుంచే కూడబెట్టాలని చెప్పింది. దీంతో భర్త నిజమే కదా అని నమ్మేలా చేసింది. ఈ మేరకు భర్తకు మాయమాటలు చెప్పింది. మహిళ తన భర్తపై ఒత్తిడి తీసుకొచ్చింది. చివరకు కిడ్నీని అమ్మేందుకు భర్త అంగీకరించాడు. ఆ తర్వాత ఏడాది పాటు వెతికిన అనంతరం కిడ్నీ అవసరమైన వ్యక్తి దొరికాడు. తన కుమార్తెకు, కుటుంబానికి ఆర్థికంగా ఉపయోగపడుతుందని భావించిన భర్త కిడ్నీని విక్రయించాడు. తన భార్య తప్పుడు ఉద్దేశాలను అంచనా వేయలేకపోయాడు. కిడ్నీ అమ్మేయగా రూ.10 లక్షలు వచ్చాయి. ఈ డబ్బును తీసుకుని ప్రియుడితో కలిసి పారిపోయింది భార్య.

కిడ్నీ అమ్మి కుటుంబాన్ని ఆర్థిక సమస్యల నుంచి బయటపడేయాలనుకున్న భర్తకు షాక్ తగిలినట్టైంది. అతని భార్య భవిష్యత్తు కోసం వేరే ప్రణాళికలు చేసుకుంది. అయితే మహిళ వెళ్లిన ప్రియుడు కూడా ఫేస్‌బుక్‌లో పరిచమైన వ్యక్తి. బారక్‌పూర్‌కు చెందిన ఓ పెయింటర్‌గా తెలుస్తోంది. ఫేస్‌బుక్ పరిచయంతో ఇద్దరు దగ్గరయ్యారు. చివరకు భర్త కిడ్నీ అమ్మేసి భార్య వెళ్లిపోయింది. భార్య వెళ్లిపోవడంతో భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు వారిద్దరిని గుర్తించారు. భర్త తన పదేళ్ల కుమార్తెతో కలిసి బారక్‌పూర్‌కు వెళ్లాడు. కానీ భార్య ఇంటి తలుపులు తెరిచేందుకు కూడా నిరాకరించింది. భర్తను బెదిరించి.. ఏం చేస్తావో చేసుకో అని చెప్పింది. అంతేకాదు.. త్వరలోనే విడాకులు ఇస్తానని తెలిపింది. భర్త కుటుంబ సభ్యులు, కూతురు వేడుకున్నా మహిళ మనసు కరగలేదు. వారితో మాట్లాడేందుకు కూడా ఆమె ఇంటి నుంచి బయటకు రాలేదు.

# నాన్న మృతదేహాన్ని రెండు ముక్కలుగా చేయాలి


## తండ్రి అంత్యక్రియల విషయంలో అన్నదమ్ముల గొడవ



రోజురోజుకు మానవతా విలువలు తగ్గిపోతున్నాయి. ఇందుకు మధ్యప్రదేశ్‌లో జరిగిన ఘటనే ఉదాహరణ. చిన్నప్పటి నుంచి ఎంతో కష్టపడి పెంచిన తండ్రి చనిపోయారు. అతడి అంత్యక్రియల విషయంలో సోదరుల మధ్య గొడవ జరిగింది. మృతుడి పెద్ద కుమారుడు.. తండ్రి శవాన్ని రెండు ముక్కలుగా చేయాలని చెప్పాడు. దీంతో అక్కడున్న వారంతా షాక్ అయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మధ్యప్రదేశ్‌లోని తికంఘర్ జిల్లాలో జతారా పోలీస్ స్టేషన్ పరిధిలోని లిధౌర్ గ్రామంలో తండ్రి అంత్యక్రియల విషయంలో అన్నదమ్ముల మధ్య గొడవ జరిగింది. తండ్రి అంత్యక్రియలకు సంబంధించి ఇద్దరు సోదరుల మధ్య వివాదం చెలరేగింది. చాలా గంటలపాటు గొడవ కొనసాగింది. వాగ్వాదం పెరిగి తండ్రి మృతదేహాన్ని రెండు ముక్కలు చేయాలని పెద్ద కుమారుడు చెప్పాడు. లిధౌరా తాల్‌కు చెందిన 85 ఏళ్ల ధ్యాని సింగ్ ఘోష్ నిన్న ఉదయం మరణించారు. ఆయన మరణానంతరం చిన్న కుమారుడు దామోదర్ అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. ధ్యాని సింగ్ ఘోష్ మరణవార్త అందుకున్న గ్రామ ప్రజలు, బంధువులు అంత్యక్రియలకు చేరుకున్నారు. అంత్యక్రియలకు సన్నాహాలు జరుగుతుండగా దామోదర్ సోదరుడు కిషన్ సింగ్ ఘోష్ కూడా కుటుంబంతో అక్కడికి చేరుకున్నాడు. కిషన్ సింగ్ వచ్చిన వెంటనే తండ్రి అంత్యక్రియలు తానే నిర్వహిస్తానని పట్టుబట్టాడు. దామోదర్ మాత్రం అంత్యక్రియలను అన్న నిర్వహించడానికి నిరాకరించాడు. ఆ తర్వాత ఇద్దరు సోదరుల మధ్య అంత్యక్రియల గురించి గొడవ ప్రారంభమైంది. తండ్రి తనతో నివసించాడని, అందుకే అంత్యక్రియలు చేస్తానని చిన్న కుమారుడు దామోదర్ చెప్పాడు. ఈ విషయమై ఇద్దరు కుమారుల మధ్య గంటల తరబడి వాగ్వాదం జరిగింది. తండ్రి మృతదేహాన్ని కూడా ఇంటి బయటే ఉంచారు. ఈ సమయంలో గ్రామ ప్రజలు, బంధువులు సోదరులిద్దరికీ చాలా నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కలిసి తండ్రి అంత్యక్రియలు నిర్వహించాలని సూచించారు. అయితే అన్నయ్య కిషన్ ఇందుకు ఏమాత్రం ఇష్టపడలేదు. ఇద్దరు అన్నదమ్ములు వేర్వేరుగా తండ్రి అంత్యక్రియలు నిర్వహించేందుకు వీలుగా తండ్రి మృతదేహాన్ని రెండు ముక్కలుగా చేయాలని కిషన్ చెప్పాడు. దీంతో అక్కడున్న వారంతా అవాక్కయ్యారు.

## ఫిబ్రవరి 5 పరీక్ష కోసం ఎస్ఎస్‌సీ జీడీ కానిస్టేబుల్ అడ్మిట్ కార్డు విడుదల


స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్సీ) జీడీ కానిస్టేబుల్ 2025 ఫిబ్రవరి 5న షెడ్యూల్ చేసిన పరీక్షకు సంబంధించి అడ్మిట్ కార్డును విడుదల చేసింది. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల అడ్మిట్ కార్డులను ssc.gov.in అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించడం ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఎస్ఎస్సీ జీడీ కానిస్టేబుల్ పరీక్షకు వెళ్లే ముందు అభ్యర్థులందరూ పరీక్ష మార్గదర్శకాలను తెలుసుకోవాలి. అడ్మిట్ కార్డ్‌ని డౌన్‌లోడ్ చేయడానికి, అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్ నంబర్, పాస్‌వర్డ్‌ను నమోదు చేసి సెక్యూరిటీ క్యాప్చాను నమోదు చేయాలి. ఇవి గుర్తుంచుకోవాలి జీడీ కానిస్టేబుల్ ఎగ్జామ్ 2025లో ఎలాంటి జాప్యం జరగకుండా అభ్యర్థులందరూ కనీసం 1 గంట ముందుగానే నిర్దేశిత పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. పరీక్షకు హాజరయ్యేందుకు అభ్యర్థులు అడ్మిట్ కార్డు ప్రింట్ కాపీని వెంట తీసుకెళ్లాలి. వెంట ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ లేదా పాస్‌పోర్ట్ వంటి చెల్లుబాటు అయ్యే ఐడీ కార్డును తీసుకెళ్లాలి. అభ్యర్థులు తమ వెంట పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోను కూడా తీసుకెళ్లాలి. మొబైల్ ఫోన్లు, కాలిక్యులేటర్లు, స్లైడ్ రూల్స్, లాగ్ టేబుల్స్, ప్రింటెడ్ లేదా రాతపూర్వక మెటీరియల్, పేపర్ ముక్కలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాన్ని పరీక్షా కేంద్రానికి తీసుకెళ్లడానికి అనుమతించరు. పరీక్ష ముగిసిన వెంటనే ఎగ్జామ్ హాల్ నుంచి బయటకు వెళ్లాలి. పరీక్షకు వెళ్లే ముందు అభ్యర్థులు అడ్మిట్ కార్డుపై రాసిన మార్గదర్శకాలను జాగ్రత్తగా చదవాలి.



# కే రాంప్ అంటున్న కిరణ్ అబ్బవరం

గత ఏడాది 'క' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న యువ నటుడు కిరణ్ అబ్బవరం మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించబోతున్నాడు. ఇప్పటికే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న దిల్ రుబా చిత్రం ఈ నెల ప్రేక్షకుల ముందుకు రానుండగా.. తాజాగా మరో సినిమాను అనౌన్స్ చేశాడు. కే రాంప్ అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ కిరణ్ కెరీర్‌లో 11వ సినిమాగా రాబోతుంది. ఈ సినిమా పూజ కార్యక్రమలు నేడు రామానాయుడు స్టూడియోస్‌లో నిర్వహించారు. ప్రముఖ నిర్మాత ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు ముఖ్య అతిథిగా వచ్చి క్లాప్ కొట్టాడు. అనంతరం టీమ్‌కి ఆల్ ది బెస్ట్ చెప్పాడు.

హాస్య మూవీస్ బ్యానర్‌లో వస్తున్న ఈ సినిమాకు రాజేశ్ దండా నిర్మిస్తుండగా.. జైన్స్ నాని దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. మలయాళ బ్యూటీ 'యుక్తి తరేజా' ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ సినిమాకి చైతన్య భరద్వాజ్ సంగీతం అందిస్తున్నాడు.



# గ్రామీ వేడుకల్లో బట్టలు విప్పేసి న్యూడ్‌గా కనిపించిన నిర్మాత భార్య..

## విచిత్ర వేషధారణలో మరో ఐదుగురు!

మ్యూజిక్ ప్రపంచలోని కళాకారులకు ఇచ్చే ప్రతిష్టాత్మక గ్రామీ అవార్డ్స్ 2025 వేడుక వైభవంగా జరిగింది. అయితే, గ్రామీస్ 2025 రెడ్ కార్పెట్ సింగర్స్, నటులు, నటీమణులు, మోడల్స్ వివిధ రకాలైన దుస్తుల్లో కనిపించి సందడి చేశారు. అయితే, వారిలో కొంతమంది విచిత్రపు వేషధారణతో గందరగోళం సృష్టించారు. ముఖ్యంగా అమెరికన్ ర్యాపర్, రికార్డ్ ప్రొడ్యూసర్ కన్యే వెస్ట్ భార్య అయిన ఆస్ట్రేలియన్ మోడల్ బియాంకా సెన్సోరి బట్టలు విప్పేసి మరి న్యూడ్ లుక్‌లో దర్శనం ఇచ్చింది. దీంతో రెడ్ కార్పెట్ దగ్గర కాసేపు గందరగోళం జరిగింది. ఆ తర్వాత ఒక్కొక్కరుగా రెడ్ కార్పెట్ లుక్ చూపించారు. వారిలో టాప్ 6 విచిత్రపు వేషధారణలు ఏవో ఇక్కడ చూద్దాం.

### న్యూడ్ లుక్‌లో బియాంక సెన్సోరి

గ్రామీస్ 2025లో అత్యంత విచిత్రమైన రెడ్ కార్పెట్ డ్రెస్‌కు పోటీ ఉంటే గనుక అందులో బియాంకా సెన్సోరినే గెలుస్తుంది. ఆస్ట్రేలియన్ మోడల్, నిర్మాత కన్యే వెస్ట్ భార్య అయినా బియాంకా సెన్సోరి ముందుగా నలుపు రంగు ఉన్న కోటులో రెడ్ కార్పెట్‌పైకి వచ్చింది. ఫొటోగ్రాఫర్స్‌కు పోజులు ఇచ్చే సమయంలో తన కోట్ తీసేసి వెనుక నుంచి నిల్చుంది. తర్వాత ముందు వైపుకు తిరిగింది.



# కాంత నుంచి దుల్కర్ సల్మాన్ ఫస్ట్ లుక్ రిలీజ్

మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్, దగ్గుబాటి రానా మల్టీస్టారర్‌గా వస్తున్న చిత్రం 'కాంత'. ఈ సినిమాకు తమిళ దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. స్పిరిట్ మీడియా, వేఫేరర్ ఫిల్మ్స్ పతాకాలపై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 1950 మద్రాస్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం మానవ బంధాలు, సామాజిక మార్పులతో గొప్ప అనుభూతిని పంచేలా ఉంటుందని దర్శకుడు ఇప్పటికే ప్రకటించాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా దుల్కర్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ ఫస్ట్ లుక్ గమనిస్తే.. మహానటి సినిమా తర్వాత మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ రోల్‌లో దుల్కర్ కనిపించబోతున్నట్లు తెలుస్తుంది.

# పింక్ చీరలో ప్రగ్యా అందాల వయ్యారాలు

హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ ఎలాంటి డ్రెస్‌లో అయినా అదరగొడుతుంటారు. చీరల్లో మరింత అందంగా కనిపిస్తారు. తాజాగా మరోసారి శారీ లుక్‌లో వావ్ అనిపించారు ఈ బ్యూటీ. పింక్ కలర్ చీర ధరించారు ప్రగ్యా జైస్వాల్. ఈ అట్రాక్టివ్ శారీలో వయ్యారాలు ఒలికించారు. మరింత అందంతో మెరిశారు ప్రగ్యా. చీరలో స్టన్నింగ్ పోజులు ఇచ్చారు ప్రగ్యా జైస్వాల్. గ్లామరస్ లుక్‌తో మెరిపించారు. క్యూట్ లుక్స్, స్మైల్‌తో ఆకట్టుకున్నారు. ఈ ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రగ్యా పోస్ట్ చేశారు. గులాబీ శారీ మూవ్‌మెంట్ అంటూ క్యాప్షన్ రాసుకొచ్చారు. ఈ ఫొటోలకు లైక్‌ల వర్షం కురుస్తోంది. నట సింహం నందమూరి బాలకృష్ణతో ప్రగ్యా జైస్వాల్ నటించిన డాకు మహారాజ్ చిత్రం గత నెల విడుదలై సూపర్ హిట్ అయింది. ఆయనతో అఖండ 2 మూవీ కూడా ఈ భామ చేయనున్నారు. టైసన్ నాయుడు చిత్రంలోనూ ప్రగ్యా నటిస్తున్నారు.



# ప్రళయ కాల రుద్రుడిగా ప్రభాస్..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు కుటుంబం నుంచి వస్తున్న ఈ మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ని ప్రకటించింది. ఈ మూవీ నుంచి ప్రభాస్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో రుద్రుడిగా ప్రభాస్ నటించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్ విడుదల చేసింది. ప్రళయ కాల రుద్రుడు.. త్రికాల మార్గదర్శకుడు, శివాజ్ఞ పరిపాలకుడు అంటూ ప్రభాస్ పోస్టర్‌ని పంచుకుంది. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ అందుకుంది.



## క్రీడా వార్తలు | SPORTS NEWS



# క్రికెటర్ల కిట్లు దాచేసిన బస్ డ్రైవర్.. ఎందుకంటే!

బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ (బీపీఎల్) క్రికెట్ టోర్నీలో వివాదాలు సాగుతూనే ఉన్నాయి. ఇప్పటికే మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు భారీగా వచ్చాయి. తాజాగా మరో రచ్చ జరుగుతోంది. చెల్లింపుల సమస్య తలెత్తింది. దర్బార్ రాజ్‌షాహి ఫ్రాంచైజీ.. ఆటగాళ్లతో పాటు సపోర్టింగ్ స్టాఫ్‌కు కూడా చెల్లింపులు ఆలస్యం చేస్తోంది. ఈ క్రమంలో ఓ మరో రచ్చ జరిగింది.

### ఆటగాళ్ల కిట్ బ్యాగ్‌లు దాచేసిన డ్రైవర్

దర్బార్ రాజ్‌షాహి టీమ్ రవాణా చేస్తున్న బస్ డ్రైవర్‌కు కూడా ఆ ఫ్రాంచైజీ యాజమాన్యం చెల్లింపులు చేయలేదు. బకాయిలు ఉండిపోయాయి. దీంతో ఆ ఫ్రాంచైజీ ప్లేయర్ల కిట్ బ్యాగ్‌లను ఆ డ్రైవర్ దాచేశాడట. తనకు రావాల్సిన డబ్బు ఇస్తేనే.. కిట్ బ్యాగ్‌లు తిరిగి ఇస్తానని అతడు చెప్పేశాడని క్రిక్ బజ్ రిపోర్ట్ వెల్లడించింది. బకాయిలు చెల్లిస్తే కిట్లు ఇచ్చి తాను వెళ్లిపోతానని ఆ డ్రైవర్ అన్నాడని తెలుస్తోంది. "ఇది సిగ్గుపడాల్సిన, చింతించాల్సిన విషయం. ఒకవేళ వాళ్లు మాకు చెల్లింపులు చేస్తే.. మేం ఆటగాళ్లకు కిట్ బ్యాగ్‌లు ఇచ్చేస్తాం. ఇప్పటి వరకు నేను నోరు తెరవలేదు. కానీ మా బకాయిలు చెల్లించేస్తే మేం ఇక్కడి నుంచి వెళ్లిపోతాం" అని బస్ డ్రైవర్ మహమ్మద్ బాబుల్ చెప్పాడని ఆ రిపోర్ట్ వెల్లడించింది.

### ఆటగాళ్లకు కూడా వెయిటింగ్

దర్బార్ రాజ్‌షాహి ఫ్రాంచైజీకి చెందిన కొందరు విదేశీ ఆటగాళ్లకు కూడా చెల్లింపులు జరగలేదని సమాచారం. దీంతో ఢాకాలోని ఓ హోటల్‌లోనే వారు ఉన్నారని తెలుస్తోంది. టీమ్ మేనేజ్‌మెంట్ సరైన సమాచారాన్ని ఇవ్వలేదట.ఇప్పటికే ఈ సీజన్ బీపీఎల్ నుంచి ఆ జట్టు ఎలిమినేట్ అయిపోయింది. అయితే, మహమ్మద్ హారిస్, అఫ్తాబ్ ఆలం, మార్క్ డేయల్, ర్యాన్ బర్ల్ సహా మరికొందరు ప్లేయర్లు పేమెంట్ కోసం వెయిట్ చేస్తున్నారని, హోటల్‌లోనే ఉండిపోయారని సమాచారం. కొందరి ఫ్రాంచేజీ పావు భాగం చెల్లించగా.. మరికొందికి ఏమీ ఇవ్వలేదని సమాచారం. చెల్లింపులు సరిగా లేకపోవడంతో ఆటగాళ్లు.. దర్బార్ రాజ్‌షాహి జట్టు మేనేజ్‌మెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలుస్తోంది. కనీసం క్లారిటీ కూడా ఇవ్వకుండా చిక్కుల్లో పెడుతున్నారని అంటున్నారట. కొందరు బంగ్లాదేశీ ఆటగాళ్లు ఆ ఫ్రాంచైజీపై గుర్రుగా ఉన్నారు. మరోవైపు.. చెల్లింపులు జరగకుండా తమ దేశాలకు వెళ్లేందుకు కొందరు ఫారిన్ ప్లేయర్లు సిద్ధమయ్యారు. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) రాజ్‌షాహి జట్టు వ్యవహారంపై విచారణ చేస్తోంది.

# విరాట్ కోహ్లీ ఆల్ టైమ్ టెస్ట్ రికార్డ్‌ను బ్రేక్ చేసిన బద్ధ శత్రువు

## అతడి ఖాతాలో మరో మైల్ స్టోన్

శ్రీలంక టూర్‌లో ఉన్న ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు, ఫస్ట్ టెస్టును గ్రాండ్‌గా ప్రారంభించింది. గాలె టెస్టులో మొదటి రోజు ఆసీస్ స్టాండ్ ఇన్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ సెంచరీ సాధించాడు. అలాగే టెస్టుల్లో పదివేల పరుగుల మైల్‌స్టోన్ అందుకున్నాడు. నిజానికి భారత్‌తో సొంత గడ్డపై జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 5వ (సిడ్నీ) టెస్టులోనే స్టీవ్ స్మిత్ ఈ రికార్డు అందుకోవాల్సినా, సొంత గడ్డపై ఈ ఫీట్ సాధించలేకపోయాడు. ఎట్టకేలకు శ్రీలంక సిరీస్‌లో హిస్టరీ క్రియేట్ చేశాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ ఆల్ టైమ్ రికార్డును కూడా స్టీవ్ స్మిత్ బ్రేక్ చేశాడు. మ్యాచ్‌లో టాస్ గెలిచిన కంగారూ టీమ్, ముందు బ్యాటింగ్ ఎంచుకుంది. మొదటి రోజు ఆసీస్ రెండు వికెట్ల నష్టానికి 330 పరుగులు చేసింది. ఇన్నింగ్స్ మొత్తంలో స్మిత్ బ్యాటింగ్ హైలెట్‌గా నిలిచింది. నిన్నటి సెంచరీ, టెస్టుల్లో స్మిత్‌కు 35వది. వీటిలో 17 విదేశాల్లో చేసినవి ఉన్నాయి. ఈ శతకంతో, టెస్ట్ క్రికెట్ హిస్టరీలో, విదేశాల్లో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్ల లిస్టులో విరాట్ కోహ్లీని దాటి ఫస్ట్ ప్లేస్‌కి చేరుకున్నాడు. నిన్నటి వరకు టీమిండియా రన్ మెషిన్ కోహ్లీ టెస్టుల్లో 16 అవే సెంచరీలతో టాప్‌లో ఉండగా, బుధవారం స్మిత్ ఆ రికార్డును బ్రేక్ చేశాడు. ఫాస్టెస్ట్ బ్యాటర్లలో సెకండ్ ప్లేస్ : 35 ఏళ్ల స్మిత్, 55 కంటే ఎక్కువ బ్యాటింగ్ యావరేజ్‌తో (56.44) టెస్టుల్లో పదివేల పరుగుల మైలురాయి అందుకున్నాడు. ఎక్కువ బ్యాటింగ్ యావరేజ్‌తో ఈ రికార్డు సాధించిన బ్యాటర్‌గా కుమార సంగక్కర (57.40) తర్వాతి స్థానంలో స్మిత్ ఉన్నాడు. ఓవరాల్‌గా టెస్టుల్లో వేగంగా 10,000 పరుగులు చేసిన ఐదో బ్యాటర్‌గా నిలిచాడు.




### నాలుగో ఆసీస్ బ్యాటర్

టెస్టుల్లో పదివేల పరుగుల రికార్డు అందుకున్న నాలుగో ఆసీస్ బ్యాటర్ స్టీవ్ స్మిత్. అతడి కంటే ముందు అలన్ బోర్డర్ (11,174), స్టీవ్ వా (10,927), రికీ పాంటింగ్ (13,378) ఈ మైల్‌స్టోన్ రీచ్ అయ్యారు. ఓవరాల్‌గా చూస్తే, ప్రపంచంలో 15వ బ్యాటర్. ఈ రికార్డుతో, మోడ్రన్ క్రికెట్‌లో 'ఫ్యాబ్ ఫోర్'లో స్టీవ్ స్మిత్ డామినేషన్ మరింత పెరిగింది. అతడు ఆడిన జనరేషన్‌లో బెస్ట్ బ్యాటర్‌గా నిలిచాడని ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ చెప్పాడు. విరాట్ కోహ్లీ, కేన్ విలియమ్సన్, జో రూట్ కంటే స్మిత్ బ్యాటింగ్ ఫిగర్స్ బెస్ట్‌గా ఉన్నాయని వివరించాడు.


# చీరతో అభిమానులను ఫిదా చేస్తోన్న లేడీ డాన్..

ఇతర క్రీడలతో పోలిస్తే భారతదేశంలో క్రికెట్‌ను ఎక్కువగా ఇష్టపడతారనే విషయం తెలిసిందే. పురుషుల క్రికెట్‌కు క్రేజ్ చాలా ఎక్కువ. అయితే గత కొంత కాలంగా మహిళా క్రికెటర్లు కూడా అభిమానుల నుంచి విపరీతమైన ప్రేమను అందుకుంటున్నారు. భారతీయ అభిమానులు సోషల్ మీడియాలో మహిళా క్రికెటర్లను తెగ ఫాలో చేస్తుంటారు. దీని కారణంగా, వారందరికీ అభిమానుల ఫాలోయింగ్ విపరీతంగా పెరిగిపోయింది. ఈ క్రమంలో స్మృతి మంధాన, శ్రేయాంక పాటిల్‌లను జాతీయ క్రష్‌లుగా పరిగణిస్తుంటారు. అయితే, అందం విషయానికి వస్తే, టీమిండియా బ్యాట్స్‌మెన్ జెమీమా రోడ్రిగ్స్ ఎవరికీ తక్కువ కాదు. జెమీమా తన స్పోర్ట్స్‌తో పాటు తన సరదా స్టైల్‌కు కూడా ప్రసిద్ధి చెందింది. అందంలో కూడా ఆమె ఎవరికీ తక్కువేం కాదండోయ్. బీసీసీఐ వార్షిక అవార్డుల వేడుకలో కూడా ఇలాంటిదే కనిపించింది. క్రికెటర్లందరూ విభిన్న స్టైల్స్‌లో కనిపించగా, మహిళా ఆటగాళ్లు తమ అందం, దుస్తుల విషయంలో ఒకరికొకరు గట్టి పోటీ ఇస్తూ కనిపించారు. ఈ అవార్డు వేడుక సందర్భంగా జెమీమా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఫొటోలను పంచుకున్నారు. ఒక అభిమాని ఆమెను ప్రశంసిస్తూ ప్రత్యేకంగా కామెంట్స్ చేశాడు.



# ధోని, కోహ్లి అంటే గంభీర్‌కి పడదా?

ప్రస్తుత టీమ్ ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్, ఆటగాడిగా దేశానికి అద్భుతమైన విజయాలు అందించాడు. చాలా కాలంపాటు మూడు ఫార్మాట్లలో కీలక ప్లేయర్‌గా కొనసాగాడు. ఇటు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో కూడా కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున సక్సెస్ అయ్యాడు. కానీ కోచ్‌గా గంభీర్‌కి కష్టకాలం కొనసాగుతోంది. అతని హయాంలో భారత్ చాలా కీలక సిరీస్‌లు కోల్పోయింది. దీంతో దూకుడుగా, ముక్కుసూటిగా ఉండే గంభీర్ వ్యవహారశైలిపై మరోసారి చర్చలు మొదలయ్యాయి. ప్రస్తుతం టీమ్‌లోని కీ ప్లేయర్స్‌కు గంభీర్‌కి పడట్లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పుడే కాదు ప్లేయర్‌గా ఉన్నప్పుడు కూడా మహేంద్ర సింగ్ ధోని, విరాట్ కోహ్లితో వివాదాలు ఉన్నాయి. ధోనిపై చాలాసార్లు బహిరంగంగా విమర్శలు చేశాడు. కోహ్లితో మైదానంలోనే వాగ్వాదాలు జరిగాయి. దీంతో చాలా మంది ధోని, కోహ్లి అంటే గంభీర్‌కి ఇష్టం లేదనే భావన కలిగింది. అయితే ఇవి కేవలం అపోహలేనా? నిజాలున్నాయా? దీని గురించి గంభీర్ చిన్ననాటి కోచ్ సంజయ్ భరద్వాజ్ స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేశారు. 'ది రౌనాక్ పాడ్‌కాస్ట్' (హిందూస్థాన్ టైమ్స్ ద్వారా)లో ఆయన మాట్లాడారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com